



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 2-7-2025 పేజీలు: 21

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


### పారిశుద్ధ్య నిర్వహణలో
## కేంద్ర సంస్థలు, జీవీఎంసీ సమన్వయం



- ప్రజారోగ్యానికి, సుందరీకరణకు భవిష్యత్తు కార్యకలాపాలు
- కేంద్ర సంస్థల ప్రతినిధులతో సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదల, ప్రజా ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాల్లో కేంద్ర యాజమాన్య సంస్థలు, జిల్లా యంత్రాంగంతో, జీవీఎంసీతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆయా సంస్థల లోపల, బయట ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, జీవీఎంసీ, కేంద్ర సంస్థల మధ్య సమన్వయం కొరవడకుండా ఉండేందుకు గాను ఇరువైపుల నుంచీ ప్రత్యేక ప్రతినిధులను నియమించుకోవాలని (తరువాయి 2వ పేజీలో)




- లంకా మైదానం అద్దె రూ. 10 లక్షలు
- దశాబ్దాలుగా ప్రభుత్వానికి వీఎల్‌టీ ఎగ్గొడుతున్న భూ యజమానులు

**గాజువాక, జూలై 1, మేజర్ న్యూస్ :** భారీ గణనాథుని పేరిట దోపిడీకి తెర లేచింది. గాజువాకలో ఏటా అత్యంత ఎత్తుగల వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించామని చెబుతూ వినాయక ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. నిమజ్జనం పూర్తిస్థాయిలో చేయకుండా అరకొరగా చేయడం కూడా గాజువాక ప్రజలకు తెలిసిందే. ఇక లంకా మైదానం యజమానులు గతంలో ఎవరు ఏ కార్యక్రమానికి అడిగినా ఉచితంగా మైదానాన్ని ఇచ్చేవారు. అయితే ఈ ఏడాది వినాయక ఉత్సవాల నిర్వాహకుల నుంచి రూ 10 లక్షలు అద్దెగా వసూలు చేశారని పలువురు చెప్తున్నారు. (తరువాయి 2వ పేజీలో)



లంకా మైదానం

### సింహగిరి ప్రదక్షిణకు
## పక్కా ఏర్పాట్లు



- సీపీ, జేసీ ఇతర అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్
- భక్తులు నడిచే 32 కి.మీ. పరిధిలో లైట్లు, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు
- ప్రతి 200 మీటర్లకు ఒకటి చొప్పున 132 పాయింట్లలో తాగునీరు
- విశ్రాంతి కోసం 13 చోట్ల హోల్టింగ్ పాయింట్లు
- అప్పూఘర్ స్నాన ఘట్టం వద్ద గజ ఈతగాళ్లు, బోట్లు, హైమాస్ లైట్ల ఏర్పాటు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 9, 10వ తేదీల్లో నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గిరి ప్రదక్షిణలో (తరువాయి 2వ పేజీలో)

### స్మశానంలో రౌడీ షీటర్
## దారుణ హత్య..!!

- కాన్వెంట్ జుంక్షన్ స్మశాన వాటికలో హత్యకు గురైన రౌడీషీటర్
- స్మశాన సిబ్బందిపై రౌడీ షీటర్ వేధింపులు
- వేధింపులు తాళలేక హత్య చేసిన సిబ్బంది?
- కాన్వెంట్ జంక్షన్ వద్ద స్మశానంలో చోటుచేసుకున్న ఘటన
- రౌడీ షీటర్ పై 20 కి పైగా కేసులు..!
- మరోసారి రౌడీ షీటర్ పై వన్ టౌన్ పోలీసుల నిఘా అట్రా ప్లాప్..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



విశాఖలోని కాన్వెంట్ జంక్షన్ వద్ద గల స్మశాన వాటికలో ఓ రౌడీ షీటర్ దారుణ హత్యకు గుర య్యాడు..!! స్మశానం సిబ్బంది రౌడీ షీటర్‌ను హత్య చేసినట్లు తెలుస్తుంది.పూర్ణ మార్కెట్ సమీపంలో పాండా వీధిలో ఉంటున్న రౌడీషీటర్ నాగమల్లి ఎల్లాజీ గత కొన్నేళ్లుగా స్మశాన సిబ్బందిని తరచుగా డబ్బులు ఇవ్వాలి అంటూ వేధిస్తూ ఉండేవాడు. తనకు డబ్బులు ఇవ్వకపోతే దాడి చేస్తానని బెదిరిస్తూ ఉండేవాడు. కొన్నేళ్లుగా ఆ రౌడీషీటర్ తరచుగా స్మశానానికి వెళ్లడం అక్కడ సిబ్బందిని డబ్బుల కోసం బెదిరించడం జరుగుతూ ఉండేది. ఎప్పటికప్పుడు రౌడీషీటర్ కు నచ్చచెప్పుతూ సిబ్బంది అతని నుంచి తప్పించుకునే వారు. డబ్బులు ఇవ్వలేదని కోపంతో ఆ రౌడీషీటర్ బరితెగించి భౌతిక దాడులకు కూడా తెగించడంతో ఇక ఆ సిబ్బంది అతని వేధింపులు తాళలేక స్మశానంలోనే అతనిని హత్య చేసినట్లు తెలుస్తుంది..!! (తరువాయి 2వ పేజీలో)

### అవినీతి ఖాకీలపై
## సీపీ సస్పెన్షన్ వేటు..!!



- ఆరోపణలు ఎదుర్కొన్న పోలీసులపై చర్యలు
- ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు..!!
- ఇందులో ఒకరు కానిస్టేబుల్, ఇద్దరు హెూంగార్డులు
- లిక్కర్ బాటిల్స్ ఘటనలో అవినీతి ఆరోపణలు
- డిజిటల్ రూపంలో లంచం
- విచారణలో వెలుగులోకి వచ్చిన అసలు విషయం
- వన్ టౌన్ పోలీస్ సిబ్బందిపై చర్యలు..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ పోలీస్ శాఖలో ప్రక్షాళన చేసేందుకు నడుం కట్టిన నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తాజాగా మరో ముగ్గురు పోలీసు సిబ్బందిపై వేటు వేశారు. లిక్కర్ బాటిల్స్ (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# దోపిడీకి సై..సై..

పంచాయతీ హయాం నుంచి ఖాళీ స్థలాల పన్ను(వీఎల్‌టీ) చెల్లించకుండా ఎగ్గొడుతున్న భూ యజమానులు ఈ ఏడాది స్థలానికి అద్దె వసూలు చేయడం విశేషం . అయితే గతంలో కూడా అద్దె వసూలు చేశారని స్థానికులు చెబుతున్నారు.

**దేవుని పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ...!**

కొందరు నిర్వాహకులు దేవుని పేరుతో దోపిడీకి ప్రతి ఏటా పాల్పడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తామే భారీ వినాయకులను పెడుతున్నామని ఊరు, వాడ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుని ఏడాదికి సరిపడా సొమ్ము సంపాదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా కొందరు నిర్వాహకులు తేరగా సొమ్ము సంపాదించేందుకు ఆ దేవుణ్ని అడ్డం పెట్టుకోవడం విశేషం. దాదాపు రూ. 100 వరకు దర్శనం టికెట్లు పెట్టి భక్తులను దోచుకుంటున్నారు. ఆఖరికి ప్రసాదాలను కూడా భక్తులకు పంచకుండా వేలం వేయడం, ఆపై ప్రసాదాన్ని పొట్లాలుగా మార్చి అమ్ముకుంటున్నారు. ప్రాంగణంలో వివిధ రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేసి స్టాల్స్ యజమానుల నుంచి రూ. 25 వేల నుంచి రూ. లక్ష వరకు సొమ్ము వసూలు చేస్తున్నారు. చివరకు పాదరక్షల స్టాండ్లను కూడా వేలం వేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులు ఎవరికి వారు ఫోటోలు తీసుకోకుండా నియంత్రిస్తున్నారు. నిర్వాహకులే ఫోటోలు తీస్తామని చెబుతూ భక్తుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖల అనుమతులను బేఖాతరు చేస్తూ ఎక్కువ రోజులు ఉత్సవాలు నిర్వహిస్తూ అందినగాడికి దోచుకుంటున్నారు. స్వామివారి నిమజ్జనం పూర్తయిన తర్వాత అదే ప్రాంతంలో ఎన్నో అవశేషాలను విడిచిపెడుతున్నారు. దాంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. అయినా సరే లెక్కచేయకుండా ధనార్జన ధ్యేయంగా నిర్వాహకులు వినాయకుని ఉత్సవాలు గాజువాకలో నిర్వహించడం పరిపాటిగా మారింది.

**ట్రాఫిక్ రద్దీ వలయంలో పాత గాజువాక కూడలి..!**

పాత గాజువాక లంకా మైదానంలో చవితి ఉత్సవాలకు ఇటీవల శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఆ మైదానం గతంలో వలె వినాయక ఉత్సవాలకు అనువుగా లేదని పలువురు చెప్తున్నారు. మైదానంలో పార్కింగ్ సౌకర్యం లేదు. ఒకవైపు ఆర్టీసీ బస్టాండ్, ఆ పక్కనే కాఫీ,టీ, తినుబండారాల స్టాల్స్ ఉన్నాయి. పాత గాజువాకలో ఆ ప్రాంతం నిత్యము ప్రజల రాకపోకలతో కిక్కిరిసి ఉంటుంది. మైదానం ఎదురుగా భారీ షాపింగ్ మాల్, ఆ పక్కనే పలు కళాశాలలు, విద్యాసంస్థలు ఉండడం వలన విద్యార్థినీ విద్యార్థులు, కొనుగోలుదారులతో ఆ ప్రాంతం ఎప్పుడు చూసినా జనంతో కిట కిట లాడుతూ ఉంటుంది. మైదానం కు మరో వైపు భారీ వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లు ఉన్నాయి. ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండే ప్రాంతంలో వినాయక ఉత్సవాలు నిర్వహించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే. గాజువాక పోలీసులు, జీవీఎంసీ, ఫైర్ సేఫ్టీ అధికారులు అన్ని అంశాలు పరిశీలించి లంకా మైదానంలో ఉత్సవాల నిర్వహణకు అనుమతులు ఇవ్వవద్దని గాజువాక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భక్తుల పేరు తో ఉత్సవాలు నిర్వహించి దేవుని పేరు చెప్పి అడ్డగోలుగా దోచుకుంటున్న నిర్వాహకులకు ముకుతాడు వేయాలని పలువురు కోరుతున్నారు.

# కేంద్ర సంస్థలు, జీవీఎంసీ సమన్వయం

సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం, కేంద్ర సంస్థలు వ్యవహరించాల్సి ఉంటుందని నిర్దేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి ఆయన కేంద్ర సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై, ఇతర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ నిర్దేశించారు. కేంద్ర సంస్థలు, తప్పకుండా జీవీఎంసీతో అనుసంధానమై పారిశుద్ధ్య పరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయా సంస్థల సమీపంలో, పరిధిలో ఉన్న డ్రెయిన్ల నుంచి మురుగు నీరు సాఫీగా వెళ్లిపోయేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ డబ్బాలు కాలువలోకి రాకుండా ముందుగానే ఎక్కడికక్కడ మెస్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పోర్ట్, రైల్వే, గెయిల్, ఎన్.హెచ్.ఎ.ఐ., ఐవోసీఎల్, స్టీల్ ప్లాంట్, హెచ్.పి.సి.ఎల్, కోరమాండల్, గంగవరం పోర్టు పరిసరాల్లో ఉత్పన్నమవుతున్న పారిశుద్ధ్య సమస్యలపై ఇరువురూ దృష్టి సారించి శాశ్వత చర్యలు చేపట్టాలని కలెక్టర్ నిర్దేశించారు. ఆయా సంస్థల పరిధిలో ఉన్న సమస్యలను, జీవీఎంసీ వైపు నుంచి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్న ఆయన వాటి పరిష్కారం కోసం ఇరు వర్గాల వారూ సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదించాలని సూచించారు. ఎక్కడ్కైనా డ్రెయిన్లు, గెడ్డలు, మురుగు నీటి కాలువలు ఆక్రమణకు గురైతే గనుక యుద్ధప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెలా జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఇరువురికీ సూచించారు.

ప్రజారోగ్యం దృష్ట్యా కేంద్ర సంస్థలు ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. ఆయా కేంద్ర పరిశ్రమలు, సంస్థలు, యూనిట్ల పరిధిలో పక్కా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రత్యేక సిబ్బందిని నియమించుకొని ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని సూచించారు. డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సరిగ్గా నిర్వహించాలని చెప్పారు. మురుగు నీరు పారేందుకు అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడిక తొలగింపు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే పచ్చదనం పెంపుదలకు, సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర సంస్థల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యకలాపాల నిర్వహణలో జీవీఎంసీ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జీవీఎంసీ సీఎంవో నరేశ్ కుమార్, ఇతర అధికారులు, కేంద్ర సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరి ప్రదక్షిణకు పక్కా ఏర్పాట్లు

పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా చూడాలన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ, దేవస్థానం, ఇతర శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేసి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 9న తెల్లవారు ర%ఖు%ము నుంచి 10 సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీస్ బందోబస్తు, పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్యూల్కైన్లు, రద్దీ ప్రదేశాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, 400 మరుగు దొడ్లు, పారిశుధ్యంతో పాటు రద్దీ ప్రదేశాల్లో ల్కైటింగ్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసి అధికారులను ఆదేశించారు. అవసరమైన అంబులెన్సులు, 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో పాటు ఒక వైద్యుడు, ఏఎన్ఎం లేదా ఆశా వర్కర్లను శిబిరాల వద్ద ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. భక్తులు ప్రదక్షిణ చేసే ప్రాంతాలతో పాటు రద్దీ ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, అవసరమైన మేరకు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. అప్పూఘర్ వద్ద భక్తులు స్నానాలు చే సమయంలో ఏ విధమైన నీటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా జాగ్రత్తలు చెప్పాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, సముద్ర తీరంలో బోట్లను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులకు చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా 09, 10వ తేదీల్లో మద్యం షాపులను మూయించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన బస్సులను నడపాలని ఆర్.టి.సి. అధికారులకు సూచించారు. స్వామివారి కొండపై అగ్నిమాపక యంత్రం, ఫైర్ నియంత్రిక పరికరాలతో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మరుగుదొడ్లతో పాటు రహదారిలో ఉండే పాఠశాలలు, కళ్యాణ మండపాల్లోని మరుగుదొడ్లను వినియోగించుటకు చర్యలు తీసుకోవాలని, భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా హోల్టింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. సమాచార శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది, ఇతర ల్కెన్ డిపార్ట్మెంట్ల అధికారులు కమాండ్ కంట్రోల్ వద్ద ఉండాలని సూచించారు. ఛైల్డ్ కేరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. చెట్ల కొమ్మలను తొలగించాలని, విద్యుత్ తీగలు వేలాడకుండా చూడాలని, గిరి ప్రదక్షిణ జరిగే దారిలో వాహనాలు అడ్డదిడ్డంగా పెట్టకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనుకోని రీతిలో ఎవరికైనా అత్యవసర వైద్య సేవలు, గానీ ఇతర సేవలు గానీ అవసరమైతే ప్రత్యేక యాప్ ద్వారా సాయం అందించేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ చెప్పారు. అలాగే ట్రాఫిక్ మేనేజ్మెంట్ కు సంబంధించి అస్త్రం యాప్ ద్వారా సాయం పొందవచ్చని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. సీసీ కెమెరాలు పెట్టాలని, ల్కెవ్ స్ట్రీమింగ్ ఇవ్వాలని సీపీ సూచించారు. తొక్కిసలాటకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సహకారం అందించాలన్నారు. పటిష్టమైన బారికేడిరగ్ ఏర్పాటు చేయాలని, హనుమంతువాక, ఇసుకతోట జంక్షన్ల వద్ద తాత్కాలిక వంతెనలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంబులెన్సులు, నీటి ట్యాంకులు సులభంగా మూవ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించగా... ముందస్తు సమాచారం అందించినట్లయితే చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు. స్వచ్ఛంద సంస్థల వారు ఏర్పాటు చేసే కౌంటర్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, సింహాచలం దేవస్థానం ఆలయ ఈఓ త్రినాథరావు, డీఆర్వో భవానీ శంకర్, జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణ మూర్తి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, రెవెన్యూ, దేవస్థానం, జీవిఎంసీ, పోలీస్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానంలో రౌడీషీటర్ దారుణహత్య

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించినట్లు సమాచారం.

**స్మశానంలోనే రౌడీ మామూళ్లు..?**

వన్ టౌన్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ నాగమల్లి ఎల్లాజీ స్మశానం లోనే రౌడీ మామూళ్లు వసూలు చేసేందుకు ప్రయత్నించడం పట్ల అక్కడ సిబ్బంది అసహనానికి గురయ్యారు.ఆ రౌడీ షీటర్ బరితెగింపుతో భయానికి కూడా లోనయ్యానట్లు భోగట్టా!!.అతను అడిగినట్లు డబ్బులు ఇవ్వకపోతే తమను ఏదైనా చేస్తాడనే భయంతో వణికిపోయారు. ఈ కారణంతోనే సిబ్బంది అతనిని హత్య చేసినట్లు తెలుస్తుంది.వేర్వేరు చోట్ల, వేర్వేరు ప్రాంతాలలో చాలామంది పాత నేరస్తులు, రౌడీ షీటర్లు సెటిల్మెంట్లు చేయడం అలాగే దౌర్జన్యాలకు పాల్పడటం,బెదిరించి రౌడీ మామూళ్లు వసూలు చేయడం జరుగుతూ ఉంటుంది. కానీ ఈ రౌడీషీటర్ ఎల్లాజీ మాత్రం నేరుగా స్మశానంలో పనిచేసే సిబ్బందిని బెదిరించి బలవంతంగా డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించడం విశేషం. అతనిపై గతంలో స్థానిక పోలీస్ స్టేషన్లో 20 కి పైగా కేసులు నమోదయి ఉన్నాయి.

**పోలీసుల నిర్లక్ష్యం..!!**

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతనిపై రౌడీ షీట్ ఉంది.గంజాయి కేసులలోనూ అలాగే హత్యయత్నం కేసులలోనూ, దొంగతనం కేసులలోనూ, బెదిరింపులు అదేవిధంగా దౌర్జన్యం,కొట్లాట కేసులు కూడా ఇతనిపై ఉన్నాయి. రౌడీ షీటర్ల పై వన్ టౌన్ పోలీసులు సరైన నిఘా పెట్టకపోవడంతో పలు దారుణాలు చోటుచేసుకుంటున్నాయి. తమను పోలీసులు ఏమీ చేయలేరనే ధైర్యంతో రౌడీ షీటర్లు మరింత బరితెగించి వరుస నేరాలకు పాల్పడుతున్నారు. స్థానిక పోలీసులు సరైన చర్యలు తీసుకుని ఉంటే రౌడీ షీటర్లు దారిలోకి వచ్చి నేరాలకు దూరంగా ఉండేవాళ్ళు.పోలీసులు రౌడీ షీటర్ల పై నిఘా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కూడా ఎన్నో నేరాలు జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు నగర పోలీసు కమిషనర్ రౌడీ షీటర్ల పై అనుక్షణం నిఘా పెట్టాలని,వారి కదలికల పై దృష్టి సారించాలని చెబుతున్న వన్ టౌన్ పోలీసులు పోలీసు బాస్ ఆదేశాలు గాలికి వదిలేశారు. అయితే కమిషనరేట్ అధికారుల కు కూడా ఈ స్టేషన్ పై ప్రత్యేక ప్రేమ ఉండడంతో అక్కడ ఏది జరిగిన పట్టించుకోవడం మా నేశారు.. దీనితో అక్కడ అధికారుల పనితీరు ఇష్టా రాజ్యంగా మారింది. దీనితో క్రైమ్ రేటు అంతకంతకు పెరుగుతూ ఉంది.ఇప్పటికైనా సీపీ దృష్టి పెట్టి పోలీసులు తమ స్టేషన్ పరిధిలో గల పాత నేరస్తులు అలాగే రౌడీషీటర్ పై నిఘా పెట్టి వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకుంటే మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అవినీతి ఖాకీల పై సీపీ సస్పెన్షన్ వేటు..!!

(మొదటి పేజీ తరువాయి)

సీజ్ చేసిన ఘటన విషయంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ముగ్గురు సిబ్బంది అవినీతికి పాల్పడ్డారు. సదరు మద్యం దుకాణం నుంచి డిజిటల్ రూపంలో ఫోన్ పే ద్వారా లంచం తీసుకున్నారు. స్టేషన్ అధికారికి అనుమానం రావడంతో ఆ ముగ్గురు సిబ్బందిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో పలు విషయాలు వెలుగు చూసాయి.

ఈ కేసులో ఒక కానిస్టేబుల్ మరో ఇద్దరు హెూంగార్డులపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. మద్యం షాప్ లో సుమారు వంద బాటిల్స్ సీజ్ చేసినట్లు తెలుస్తుంది. కానీ అందులో కొన్ని బాటిల్స్ మాత్రమే లెక్క చూపించినట్లు సమాచారం. దీనికి తోడు మద్యం షాపు నుంచి డిజిటల్ రూపంలో ఫోన్పే ద్వారా లంచం కూడా తీసుకోవడం జరిగింది. దొరికిన బాటిల్సులలో తప్పుడు లెక్కలు చూపించి కొన్ని లిక్కర్ బాటిల్స్ ను బెల్ట్ షాపుకు అమ్మినట్లు విచారణలో వెల్లడయింది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిపి ఆ అవినీతి ఖాకీల పై చర్యలు తీసుకున్నారు. ఆ ముగ్గురిని సస్పెండ్ చేశారు. సి పి బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తయిన తర్వాత మళ్ళీ అవినీతిపై దృష్టి సారించి అక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఒక్కసారిగా ముగ్గురు సిబ్బందిపై వేటు వేయడం కమిషనరేట్ చరిత్రలో ఇదే మొదటిసారి అని తెలుస్తుంది.

ఇటీవల కాలంలో అనేకమంది పోలీసులు, పోలీసు అధికారులు లంచాలు డిజిటల్ రూపంలో తీసుకొని అడ్డంగా బుక్ అయిన వారే ఎక్కువగా ఉన్నారు. సిపి ఇటువంటి వారిపై ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ కూడా పోలీసులలో మార్పు రావడం లేదు. సిపి అంటే భయం లేకుండా పోలీస్ స్టేషన్ అడ్డాగే చాలామంది అవినీతి , అక్రమాలకు పాల్పడుతున్నారు. నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో చాలామంది సిబ్బంది పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కొంతమందిపై సీపీకి ఫిర్యాదులు అందిన దాఖలాలు కూడా ఉన్నాయి. విచారణలో నేర నిర్ధారణ రుజువు కావడంతో కొందరు పై వేటువేయడం జరుగుతుంది. మరికొందరు పోలీసులు అలాగే పోలీసు అధికారులు తమకు గల రాజకీయ అండదండలతో పై అధికారులను బెదిరించే స్థాయికి వచ్చారు. స్టేషన్ బయటే కాకుండా స్టేషన్ లోపల కూడా అక్రమాలు చేస్తూ అడ్డంగా లంచం రూపంలో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. అడ్డంగా ఆస్తులను కూడగడుతున్నారు. ఇటువంటి వారిపై సిపి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## పలు కార్యక్రమాలు నిర్వహించిన ఎంపీడీవో పి పద్మజ



**సబ్బవరం, జూలై 1, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం మల్లు నాయుడుపాలెం గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీడీవో పి పద్మజ. గ్రామంలో పరిశుభ్రత చేయించి బ్లీచింగ్ కొట్టించారు. ఆమె గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. డ్రైనేజీలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే అనారోగ్య పాలు అవుతామని మలేరియా, డయేరియా వంటి వ్యాధులు వస్తాయని ఆమె గ్రామ ప్రజలతో మాట్లాడారు. అంతేకాకుండా ఎంపీడీవో పి. పద్మజ మల్లు నాయుడుపాలెం, అంతకాపల్లి, వంగలి గ్రామాల్లో పెన్షన్ పంపిణీ చేశారు..

# జిల్లా వ్యాప్తంగా స్కూల్ బస్సులపై రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్

### - 44 వాహనాలపై కేసులు, 2 వాహనాలు సీజ్, 97,480 జరిమానా

### : జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్



అనకాపల్లి ప్రతినిధి, జులై 1, మేజర్ న్యూస్‌బీ విద్యార్థుల రక్షణ పరంగా మోటారు వాహన నిబంధనల అమలులో భాగంగా రవాణా శాఖ అధికారులు మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు విద్యా సంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనేక ఉల్లంఘనల నిమిత్తం 44 వాహనాలపై కేసులు నమోదు చేయబడినట్టు జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్ తెలిపారు. నమోదు చేసిన కేసుల్లో ప్రధానంగా వాహన సామర్థ్య ధృవీకరణ లేకపోవడం, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ లేకపోవడం, ప్రథమ చికిత్స పెట్టె లేకపోవడం, సీటింగ్ పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వంటి ఉలంఘనలు ఉన్నట్టు అయన తెలిపారు. వాహన పన్ను, ఫిట్‌నెస్ మరియు పర్మిట్ లేకుండా నడుపుతున్న రెండు స్కూలు వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఇంకా పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటోలపై కూడా కేసులు నమోదు చేశారు. మోటారు వాహన చట్టం ప్రకారం ఒక ఆటోలో ఆరుమందికి మించి విద్యార్థులను తీసుకెళ్లరాదు అనే నిబంధనను పాటించకపోవడం వల్ల ఈ చర్యలు తీసుకున్నట్లు అయన వెల్లడించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం ?97,480 జరిమానా విధించారు. ఈ తనిఖీలు విద్యార్థుల భద్రత దృష్ట్యా కొనసాగుతా యని జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రమణ, రాజన్న, వెంకటరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు -హోం మంత్రి




**నక్కపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ ప్రభుత్వం కార్యక్రమం నేటినుంచి ప్రారంభం కానుండడంతో నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్ ఛార్జులతో సమావేశం నిర్వాహిం చారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 2014 - 19 మధ్య పాయకరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని గుర్తు చేశారు. కానీ 2019 - 24 మధ్య వైసీపీ హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రం అథోగతి పాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నియోజకవర్గంతో పాటు రాష్ట్రం మళ్లీ ప్రగతి బాట పట్టిందని చెప్పారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను నియోజకవర్గానికి తెచ్చామని తెలిపారు. త్వరలో బొమ్మల తయారీ పరిశ్రమ రాబోతోందని, నియోజకవర్గంలో సుమారు 55 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించబోతున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనం, దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 గ్యాస సిలిండర్లు, పెన్షన్లు.. ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయాలు కూడా తీసుకోవాలని హోం మంత్రి అనిత సూచించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాయకరావుపేట మార్కెట్ కమిటి చైర్మన్ దేవరపు సత్యనారాయణ,

నియోజకవర్గ కన్వినర్ కొప్పిశెట్టి వెంకటేష్, కోటఉరట్ల మండల పార్టీ అధ్యక్షులు లింగన్న నాయుడు, యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలంకంటి అబద్ధం, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పాయరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చించలపు పద్దు, మాజీ ఎం.పి.పి వినోద్ రాజు, మాజీ జెడ్ పి టి సి కురందాసు నూకరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, సినీయర్ నాయకులు పాల్గొన్నారు.



# సమాజంలో వైద్యుని పాత్ర కీలకమైనది

## కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 1, మేజర్‌న్యూస్:** ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకితభావంతో వైద్య సేవలందజేయాలని, రోగుల పట్ల సేవా దృక్పథంతో మెలగాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వైద్యులందరికీ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో జాతీయ డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమం పై వైద్య ఆరోగ్య శాఖ అధికరులతో సమీక్ష నిర్వహించిన అనంతరం. జులై 01 మంగళవారం న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలజీ కి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కి, ఎన్టీఆర్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ కృష్ణ రావు కు మరియు వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వైద్యుని పాత్ర ఎంతో ప్రత్యేకమైనది, ఆవశ్యకమైనదనీ, ప్రజారోగ్య శ్రేయస్సుకు ప్రతీ వైద్యాధికారి, వైద్యులు కృషి చేయాలని తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడి సామాజిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. జిల్లాలో గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల ఆవశ్యకత చాలా ఉందని ఇప్పటికే చాలా మంది వైద్యాధికారులు, వైద్యులు కృషి చేస్తున్నారని ప్రతీ ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. వైద్య వృత్తి లో అంకిత భావంతో పాటు సేవా దృక్పథం అలవర్చుకుంటే ప్రజలకు మెరుగైన వైద్యం అందడమే గాక, మనకెంతో సంతృప్తి నిస్తుందన్నారు. సమాజంలో వైద్యుని పాత్ర ఎప్పటికీ ఇనుమడింప జేసేలా వైద్య సేవలందజేయాలని వైద్యలందరికీ కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ కృష్ణ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జ్యోతి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రశాంతి ఇతర ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామలక్ష్మణమూర్తి జయంతి వేడుకలు



**బాడంగి, జూలై 1, మేజర్ న్యూస్:** బాడంగి శాఖా గ్రంథాలయంలో మంగళవారం ప్రముఖ గ్రంథాలయోద్యమనాయకుడు జయంతి రామలక్ష్మణమూర్తి గారి 94వ జయంతి వేడుకలు గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవిబాబు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు ఈ జయంతి సందర్భంగా మూర్తి గారి చిత్రపటానికి పూలమాలలతో అలంకరణ చేసి, జ్యోతిప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు, వారు రామలక్ష్మణమూర్తి గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన గ్రంథాలయోద్యమానికి చేసిన కృషి పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మూర్తి గారి ఆత్మీయ సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## బొబ్బిలి ఉప ఖజానా అధికారి పద్మనాభంకు ఘన సన్మానం



**బొబ్బిలి, జూలై 1, మేజర్ న్యూస్:** బొబ్బిలి ఉప ఖజానా అధికారి పి.వి పద్మనాభం కి రాష్ట్రీయ గౌరవ శాఖ వీర పురస్కార్ శ్రీ శ్రీదేవి కళ్యాణ సేవా ట్రస్ట్ ఢిల్లీ వారు ప్రధానం చేసిన సందర్భంగా బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈయన 500 కు పైగా గోవులను కబేలాల నుండి రక్షించారు. ఈయన గొప్ప మనసున్న మారాజు. జీవుల మీద పద్మనాభం కి ఉన్న మంచి మనస్తత్వాన్ని గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎస్ వి రమణ మూర్తి కొనియాడారు. మరి ఈ కార్యక్రమంలో వనమిత్ర కృష్ణదాసు ఆరికతోట పి డి రత్న కిషోర్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త చెలికాని కేశవ, గ్రీన్ బెల్ట్ ఉపాధ్యక్షులు ఏ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పద్మనాభం మాట్లాడుతూ బొబ్బిలి లోని తప్పకుండా గో సంరక్షణ కేంద్రా న్ని మీ సహాయ సహకారాలతో ఏర్పాటు చేయగలనని హామీ ఇచ్చారు.

## లక్ష చామంతులతో జగన్నాథునికి పూలంగిసేవ



**విజయనగరం టౌన్, జూలై 1, మేజర్ న్యూస్:** రథ యాత్ర లో భాగంగా 5వ రోజు జగన్నాథ బలభద్ర సుభద్ర లకు లక్ష చామంతి పూలతో అఖండ పూలంగిసేవ వైభవంగా జరిగింది. మంగళవారం హుకుంపేట గుండిచా మందిరం వద్ద పర్యవేక్షకులు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (బొడ్డు పండు), పద్మజ మాట్లాడుతూ రథయాత్ర మహోత్సవంలో భాగంగా 5వ రోజు శీలవిరుపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం మణిబాబు, చక్రవర్తి ఆచార్యులు ఆధ్వర్యంలో లక్ష చామంతి పువ్వులతో అఖండ పూలంగి సేవ, భగవద్గీత 18అధ్యాయముల పారాయణం, విష్ణు సహస్రనామాలు, సుందరకాండ పారాయణం కదు రమ్య%శీ%గా నిర్వహించుచున్నట్లు, సాయంత్రం 4గంటలకు తిరువీధి ఉత్సవం, శీలవిరుపు ఉత్సవం నిర్వహిస్తామని బొడ్డు పండు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భక్తులకోసం అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రథయాత్ర తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూలై 5 మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారిని మేళ తాళాలతో అంగరంగ వైభవంగా గుండిచా మందిరం నుండి శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి వారి దేవాలయం వరకు ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## పాల్తేరు గ్రామంలో "పల్లె నిద్ర" కార్యక్రమం



**బాడంగి, జూలై 1 (మేజర్ న్యూస్):** బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) కె. నారాయణరావు నేతృత్వంలో సోమవారం రాత్రి పాల్తేరు గ్రామ సచివాలయంలో "పల్లె నిద్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలలో భాగంగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు సీఐ నారాయణరావు తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలను మెరుగుపర్చే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖ పల్లె నిద్రలాంటివి నిర్వహిస్తోందని పేర్కొన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, వాటిలో చిక్కుకోవడం వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదముందని హెచ్చరించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఈ కార్యక్రమాల ద్వారా సామాజిక నైతికతపై అవగాహన పెరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూలై 1: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ బేబినాయన ఆదేశాలతో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ శరత్ బాబు పురపాలక సంఘ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. వీటిలో 3వ వార్డు సంఘ వీధిలో సి సి రోడ్డు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 10.60 లక్షల తో పనులు మంజూరు. 25వ వార్డు సాయి నగర్ లేన్ 1 యందు రూ.1.60 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు నిర్మాణం మరియు సి. సి కల్వర్ట్ నిర్మాణం చేయుటకు 2.50 లక్షలు అంచనా వ్యయం,19 వ వార్డు- పాత వెంకట కృష్ణ థియేటర్ వద్ద కల్వర్ట్ బాగుచేయుటకు అంచనా వ్యయం 3.00 లక్షలు తో శంఖుస్థాపన చేయుట జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ చైర్‌పర్సన్ శ్రీ ఆర్ శరత్ బాబు పాల్గొన్నారు. బొబ్బిలి పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, శంఖుస్థాపన చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కిరణ్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ గుప్తా, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కోటేశ్వర రావు,వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్‌లు, టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నాన్ పిహెచ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**నెల్లిమర్ల, జూలై 1, మేజర్ న్యూస్:** మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికులు, నాన్ పిచ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ జగన్మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు చెవిలో పువ్వుతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని కమిషనర్ తారక్ నాథ్ కి సమ్మె నోటీసు ఇచ్చారు. జగన్మోహన్ మాట్లాడుతూ మునిసిపల్ నాన్ పిహెచ్ కార్మికులకు పారిశుధ్య కార్మికులతో సమానంగా జీఓ 36 ప్రకారం బేసిక్ వేతనం రూ.21000, టెక్నికల్ వేతనం రూ.24500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు కార్మికులందరికీ షరతులు లేకుండా వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, శ్రీను, పైడిరాజు, బాబు రావు, హరిబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పెట్టుబడి సాయం అందించాలి



**నెల్లిమర్ల, జూలై 1, మేజర్ న్యూస్:** రైతులకు పెట్టుబడి సాయం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల మండలం కొండ గుంపాంలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు ఇతర పెట్టుబడులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు. మండలంలో రీసర్వే అయిన గ్రామాలలో ఒన్ బిలు రాక రైతులు పంట రుణాలు రెన్యువల్, కొత్త రుణాలు మంజూరుకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

## ఆరోగ్య విధాత.. అభయ ప్రదాత వైద్యుడు : డాక్టర్ సన్యాసమ్మ



**విజయనగరం టౌన్, జూలై 1, మేజర్ న్యూస్:** వైద్యుణ్ని సాక్షాత్తు నారాయణ స్వరూపంగా భావించే సనాతన సంస్కృతి మనది అని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లాశాఖ సలహాదారు మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సన్యాసమ్మ పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏపి గ్రంథాలయ సంఘం, విజయనగరం జిల్లా శాఖ, సీతం ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైద్యులు తమ వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని, వారికి ఎన్ని బాధలు ఉన్నా బయటకు మాత్రం నవ్వుతూ రోగుల బాధలు విని వారి జబ్బుల నుండి ఉపశమనం కలిగిస్తారని అన్నారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ జాడ శ్రీకాంత్ మాట్లాడుతూ మందులు రోగాలను నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేస్తారని దేశాన్ని రక్షించేవారు సైనికులైతే దేహాన్ని రక్షించేవారు వైద్యులని అన్నారు. మిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బలిజేపల్లి ప్రణీత, డాక్టర్ ఉంగరాల కిరణ్‌లు మాట్లాడుతూ అనారోగ్యం బారినపడి వైద్యుని చికిత్సతో సాంత్వన పొందిన సందర్భంలో డాక్టర్ల విలువ ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది డాక్టరు అందించిన సేవ రోగి మనోఫలకంపై శాశ్వతంగా ముద్రితమౌతుందని అన్నారు. కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలనం చేసిన సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ 1882 జులై ఒకటిన జన్మించి, 1962లో అదే తేదీన భౌతికయాత్ర చాలించిన 'భారతరత్న' డాక్టర్ బి.సి.రాయ్ స్మరణలో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ తో కలిసి డాక్టర్ శశిభూషణరావు వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సీతం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రమణమూర్తి, సత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ఏడాది పాలన ప్రజానురంజకం

- నేటి నుండి “సుపరిపాలన తొలి అడుగు “కార్యక్రమం ప్రారంభం
- పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలి
- క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు



**నరసన్నపేట, జూలై 1, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం తామరపల్లి గ్రామంలో “సుపరిపాలన తొలి అడుగు” కార్యక్రమం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రారంభిస్తారని పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలని టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ గొద్దు చిట్టిబాబు పిలుపునిచ్చారు . కూటమి ఏడాది పాలన ప్రజారంజికముగా కొనసాగిందని, అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేస్తూ, ఆర్థికలోటును అధిగమిస్తూ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజలు ఒక మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందిన కూటమి ఏడాది పాలన కార్యక్రమాలను ఇంటింటికి వివరించి, రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం అందించే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు 7000 రూపాయలు అందించే కార్యక్రమాన్ని ఈ నెలలో ప్రారంభిస్తారని ఆయన అన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజామద్దతు కూటమి అభ్యర్థులకు అందించి స్థానిక ప్రజా ప్రతినిధులుగా సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని ప్రజలకు చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. ప్రజా అభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సాగడం పట్ల ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లువిరుస్తున్నాయని, చంద్రబాబు దూరదృష్టి, పవన్ కళ్యాణ్ సహకారము, కేంద్ర ప్రభుత్వం తోడుతో ఆర్థిక ఇబ్బందుల నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించి, అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజా మద్దతు అందివ్వాలని, రేపటి నుండి నెలరోజుల పాటు కొనసాగే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని క్లస్టర్ ఇన్చార్జి గొద్దు చిట్టిబాబు అన్నారు.

## బీజేపీ రాష్ట్ర సారధికి శుభాకాంక్షలు తెలిపిన సిరిపురం



**కొత్తూరు, జులై 1, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన సారధి గా బాధ్యతలు చేపట్టనున్న పి వి యన్ మాధవ్‌కు జిల్లా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడలో కన్వెన్షన్ హాల్ లో మాధవ్ కు పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాద పూర్వకం కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ భాధ్యత ల్లో మీవెంట ఉండి అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, జూలై 1, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. మంగళవారం వనితమండలం పంచాయతీ, గజపతినగరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కాయ రవి, ధర్మాన అమ్మన్నాయుడు, కురిటి ఈశ్వరరావు, దుంగ యర్రం, మెండ రామ, రమణ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో సాంకేతికతదే అగ్రస్థానం

### :సీఐ ఎం శ్రీనివాసరావు



**నరసన్నపేట, జూలై 1, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో సాంకేతికతదే అగ్రస్థానమని, అందులోనూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , ప్రోగ్రామింగ్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ ముందు ఉంటాయని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్ రావు అన్నారు . తన కార్యాలయంలో మంగళవారం ఐఐటి మద్రాస్ తో ఒప్పందం కుదుర్చుకుని స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం ద్వారా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్ పై పట్టున్నవారు మేటి అవకాశాలు సొంతం చేసుకుంటారని అన్నారు. ఆ దిశగా ఆలోచించి పద్మావతి జూనియర్ కళాశాల ఐఐటి మద్రాస్ తో స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం లో భాగమవడం సంతోషం అన్నారు. డేటా సైన్స్ కు సంబందించి డేటాను అధ్యయనం చేయడం, డేటాను విశ్లేషించడం , ప్రోగ్రామింగ్ తదితర వినూత్నమైన అంశాలను ఈ శిక్షణ కార్యక్రమంలో పొందుపరిచారని విద్యార్థులు ఆయనకు తెలియజేశారు. విద్యార్థులు ఇంజనీరింగ్ రంగంలోకి అడుగుపెట్టే సమయంలో ఎదురయ్యే సవాళ్లపై అవగాహన కల్పించడంతోపాటు తగిన మార్గదర్శకత్వాన్ని అందించడం జరిగిందని కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ వివరించారు. ఇంజనీరింగ్ ప్రపంచంతో విద్యార్థులు అనుసంధానం కావడానికి అవసరమైన వాస్తవిక అనుభవాలను అందించడంలో ఐఐటి మద్రాస్ ఈ కోర్సు రూపొందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు , అధ్యాపకులు బి రాంబాబు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**ఆమదాలవలస, జూలై 1, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆముదలవలస మున్సిపాలిటీలో హడ్కో కాలనీలో నూతనముగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడంతో నేటి సమాజంలో అందరికీ సమాన న్యాయం దక్కుతుందని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వారి జీవన ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. చిన్న తనములోనే కుల వివక్ష, అంటరానితనము వల్ల ఎన్నో ఇబ్బందులు, అవమానాలను ఎదుర్కొని ఉన్నత విద్య అనే ఆయుధంతో అవమానాలను, గెలుపుకు సోపానాలుగా మలుచుకొని ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించారని అన్నారు. ఒక ప్రముఖ న్యాయవాది, ఆర్థిక వేత్త, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, అన్నిటికీ మించి భారత రాజ్యాంగ రూపకర్త, అన్ని రంగాల్లో గొప్ప విజయాన్ని సాధించిన మహానీయుడుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ, ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాలని సూచించారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. బిఆర్ అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, భారత దేశ ఉనికి ఉన్నంతవరకు ఆయన రాసిన రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ్ రవికుమార్ అన్నారు. అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందారని, ఆయన రాసిన రాజ్యాంగంలో భారతదేశం, ఇతర దేశాలకు మార్గదర్శకం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, బిజెపి ఇంచార్జ్ పేడాడ సూరప నాయుడు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, ఎన్ని శ్రీదేవి, మొదలవలస రమేష్, అంబేద్కర్, లోపింటి తేజేశ్వరరావు, రాడా విజయ్ కుమార్, జై భీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎఐఐఈఎ సంఘంతోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం



**పలాస, జూలై 1, మేజర్‌న్యూస్:** ఎల్ఐసి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎఐఐఈఎ సంఘంతోనే వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఎఐఐఈఎ అధ్యక్ష,కార్యదర్శులు ఎన్.సుబ్బారావు,జె. మాధవరావు అన్నారు.కాశీబుగ్గ ఎల్ఐసి కార్యాలయం వద్ద మంగళవారం ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఎఐఐఈఎ సంఘం 75 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అధ్యక్షుడు జె. మాధవరావు సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు.సీనియర్ సభ్యులు కరువయ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్. సుబ్బారావు మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలో శతశాతం ప్రైవేటు పెట్టుబడులకు అవకాశం ఇవ్వకూడదన్నారు.తక్షణమే జిఎస్టి తొలగించాలని డిమాండ్ చేశారు.క్లాస్ 3,4 ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ కోరారు.భీమా రంగంలో వేతనం, ఉద్యోగ భద్రత,పిఎఫ్,గ్యాడ్యూటీ,సెలవులు, సిక్ లీవ్ వంటి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన సంఘం ఎఐఐఈఎ అని చెప్పారు.ఉద్యోగులకు పింఛను హక్కు కల్పించింది కూడా మా సంఘమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ టి.బిసయ్,ఎబిఎంలు రాజాగణపతి,సురేష్,సభ్యులు చిన్నంనాయుడు,గేదెల మోహన్,వై.క్రిష్ణ హైమా తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ వాల్‌ను పరిశీలించిన మేయర్ పీలా



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** నగరంలో వర్షాలు కురుస్తున్నందున కొండ ప్రాంతాలలోని రిటర్నింగ్ వాల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 4వ జోన్ 28వ వార్డు లైన్స్ క్లబ్ ఎదురుగా జై సంతోషిమాత కాలనీ లోని కొండవాలు ప్రాంతంలో ఉన్న రిటర్నింగ్ వాల్ నుండి సమీపం లో నున్న అపార్టుమెంట్ పార్కింగు ప్రదేశం లోనికి చిమ్ముతున్న వర్షపు నీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంతాలలో ఉన్న రిటర్నింగ్ వాల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అలాగే జై సంతోషిమాత కాలనీ కొండవాలు ప్రాంతంలో ఉన్నందున అక్కడ ఒక అపార్టుమెంట్ పార్కింగు ప్రాంతం లోనికి రిటైనింగ్ వాల్ వర్షపు నీరు లీకై వస్తున్నందున, ఆ రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టాలని, వర్షపు నీరు వలన అక్కడ వున్న కాలువలు పొంగిపొర్లకుండా వాటికి మరమ్మతులు చేపట్టాలని, కాలువలలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని, భూగర్భ డ్రైనేజీ లోని మురుగు పొంగు పొర్లకుండా ఎప్పటికప్పుడు నాళాలను శుభ్రం చేయాలన్నారు. వర్షాలు విరివిరిగా పడుతున్నందున వర్షపు నీరు నిల్వ ఉన్నందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని అందుకు ఎప్పటికప్పుడు వర్షపు నీరు నిల్వ లేకుండా కాలువలను సుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, పి.వి.వి. సత్యనారాయణ రాజు, ఇతర అధికారులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులందరికీ అందించాలి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులందరికీ ఒకటవ తేదీనే అందించే ప్రక్రియను పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన జోన్-3, 18 వార్డులో ఫిషర్ మాన్ కాలనీ నందు దివ్యాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందించారు. ముందుగా జీవీఎంసీ కమిషనర్ ఫిషర్ మాన్ కాలనీ నందు దివ్యాంగురాలైన చిడతా దాసమ్మకు 6 వేల రూపాయలను అందించి, సమీపంలోనున్న దౌలపిల్లి నాగరత్నం, రాగతి చిట్టి అనే వితంతు మహిళలకు వితంతువు పింఛన్లను ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున స్వయంగా కమిషనర్ అందించారు. అందరికీ ఒకటవ తేదీనే పింఛన్లను అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ రాగతి చిట్టి అనే వితంతు మహిళతో మాట్లాడుతూ, ప్రతినెల అందుతున్న పింఛనుతో ఏం చేస్తున్నారని, అలాగే కుటుంబ సభ్యులు ఎంతమంది ఏం చదువుతున్నారని అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందించిన పింఛనును కుటుంబ అవసరాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని ఆమెకు సూచించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న సచివాలయ వార్డు కార్యదర్శులు, ఉద్యోగులు ఒకటవ తేదీ నాడే పింఛన్లను అందించే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని యూసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం సత్యవేణిని కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఫిషర్ మాన్ కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్మికుల పనితీరును పరిశీలించి, నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ జరగాలని, అపరిశుభ్ర ప్రదేశాల్లో వ్యర్థాలు ఉన్న ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, వ్యర్థాలను సేకరించే వాహనాలు రాకపోకలు వివరాలను గమనించి వీధులలో, వార్డులలో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టేలా విధులు నిర్వహించాలని, రోడ్లపై నిర్మాణ కట్టడాల వ్యర్థాలను గమనించి వారి నుండి అపరాధ రుసుమును వసూలు చేయాలని సహాయక వైద్యాధికారి బి.ప్రసాదరావు ను కమిషనర్ ఆదేశించారు.

# కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాం...

- జీవీఎంసీ కాంట్రాక్టర్ల కు రూ. 430 కోట్లు బకాయిలు బిల్లు ఇవ్వండి...
- నిధి పోర్టర్ వల్ల మరింత జాప్యం...
- జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, సంజీవరెడ్డి ఆవేదన...




**విశాఖపటనం, జూలై 1, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం రావడంతో ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, బకాయి బిల్లులు ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని ఏడాదిగా ఎదురుచూసిన మాకు నిరాసే ఎదురయిందని, జీవీఎంసీలో కాంట్రాక్టర్లకు బకాయి ఉన్న రూ. 430 కోట్లు బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరుతూ జీవీఎంసీ కాంట్రాక్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కోరారు. మంగళవారం రాయల్ ఫోర్ట్ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీ వివి నాగరాజు, ఎం సంజీవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు జరిగిన అన్యాయం ఈ ప్రభుత్వంలో జరగదని ఆశపడ్డామని , కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైన జీవీఎంసీ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 400 మంది కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కాంట్రాక్ట్ కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకునేలా జీవీఎంసీ వెంటనే బకాయి బిల్లులను చెల్లించాలని కోరారు. ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న పనులు చేస్తున్నామన్నారు. ఇటీవల యోగాంధ్ర లో అధికారులు అప్పగించిన పనులన్నీ చేశామని తెలియజేశారు. విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం ఆయన మాకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. నిధి పోర్టర్ వల్ల మరింత జాప్యం జరుగుతుందన్నారు. ఏడాదిగా ఉన్న బిల్స్ ఇప్పుడు నిధి పోర్టర్ లో నమోదు చేయడం సాధ్యం కావడం లేదు అన్నారు. ఎస్ డి ఎఫ్ బిల్లులు గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న దాదాపు 5 కోట్లు ఉన్నాయన్నారు. ఈఎండిలు చెల్లింపు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా ఇవ్వడం లేదన్నారు. జీ జీ ఎం పీ వర్కులు గాను సుమారు రూ .8: 50 కోట్లు కాంట్రాక్టులకు బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. బిల్లులు అందక కాంట్రాక్టర్ల తీవ్రంగా నలిగిపోతున్నారని వారి జీవితాలు చిందరవందర అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తాజాగా చిన్న కాంట్రాక్టర్ల జీవనోపాధిని దెబ్బతీసేలా మొత్తం పనులన్నీ వందల కోట్ల రూపంలో ప్యాకేజీ పెట్టి, బడా కాంట్రాక్టర్ లకు అప్పగించాలన్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ 400 మంది కాంట్రాక్టర్లు పై దాదాపు పదివేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. వారిని రోడ్డుపాలు చేయొద్దని వేడుకున్నారు. గతంలో ప్రధాన కార్యాలయంలో ఉన్న డిబి లు గత కొన్నేళ్లగా జోనల్ కార్యాలయాలకు వెళ్లిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మళ్లీ ప్రధాన కార్యాలయానికి డీబీలను ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్లు అంతా ముక్తకంఠం తో కోరారు. ఇటీవల జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ కు కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కేతన్ గార్గ్ తమ సమస్యలు తెలియజే శామని, వారు సానుకూలంగా స్పందించారని , త్వరలోనే పెండింగ్ బిల్లులు విడుదల చేస్తారని ఎంతో ఆశగాం ఎదురు చూస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌కు అన్ని ఏర్పాట్లు..





**విశాఖపట్నం, జూలై 1, మేజర్న్యూస్:** రాష్ట్రంలోని యువ క్రికెటర్లకు వేదికగా నిలిచే ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)-2025 విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. ఏపీఎల్ సీజన్ -4 లో క్రికెట్ ఆడేందుకు యువతీ యువకులు ఇద్దరికీ అవకాశాలను అందించేందుకు గవర్నింగ్ కౌన్సిల్ పలు ప్రగతిశీల చర్యలు తీసుకుందని అన్నారు.ఏపీఎల్ -సీజన్ 4 కి సంబందించి బిడ్డింగ్ జూన్ 27 వ తేదీ వేయగా, జూలై 1 వ తేదీ సాయంత్రం 4:30 గంటల సమయంలో పాదర్శకంగా పరిశీలించి సంస్థల యాజమానుల పేర్లు ప్రకటించటం జరిగిందని పేర్కొన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ , ఏసీఏ గౌరవ కార్యదర్శి, ఎంపీ సానా సతీష్ బాబు సహకారంతో నిర్వహించబోయే ఏపీఎల్-4 బిడ్డింగ్ కి అద్భుత స్పందన లభించిందన్నారు. గతంలో 6 జట్లతో కొనసాగిన ఏపీఎల్ ఇప్పుడు ఏడు జట్లుగా విస్తరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న యువ క్రికెటర్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే జట్లు సంఖ్య పెంచినట్లు పేర్కొన్నారు. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, మెంబెర్ దండమూడి శ్రీనివాస్ పర్యవేక్షణలో బిడ్డింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్నారు. ఈ ఏపీఎ -4 లో ఆర్.కె. స్పోర్ట్స్-సౌత్ జోన్, 2. అక్షర ఎంటర్ ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -సౌత్ జోన్, 3. విజేత సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ -సౌత్ జోన్, 4.అపర్ణా మెరైన్ ఎక్స్‌పోర్ట్స్-సెంట్రల్ జోన్, 5.మైత్రి మూవీ మేకర్స్-సెంట్రల్ జోన్, 6.మార్లిన్ గ్లోబల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ - నార్త్ జోన్, 7.స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ - నార్త్ జోన్ ఈ సంస్థలు ఫ్రాంచైజీలు సొంతం చేసుకున్నట్లు ప్రకటించారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ జ్వరాల నియంత్రణ సాధ్యం



**విశాఖపట్నం, జూలై 1, మేజర్న్యూస్:** పగటిపూట కుట్టే దోమల ద్వారా డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుందని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మలేరియా కెవిఎస్ ప్రసాదరావు జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి వారి భాగస్వామ్యంతో నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీటిని నిల్వ చేసే కుండీలు గోళాలు సంపులు ట్యాంకులు నీటినీ నిలువ చేసే పాత్రలు వారానికి ఒకరోజు ఖాళీ చేయించి మరల పట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. ఈ నివారణ పద్ధతులు ప్రజలు పాటించేలా సిబ్బంది ప్రతి ఒక్కరు కృషి చేయాలి. నీటి నిల్వలపై మూతలు లేదా గుడ్డ కట్టేలా చూడాలి. నీటిని నిల్వ చేసే డ్రమ్ములు కుండీలు కొబ్బరి పీచు లేదా స్క్రబ్బర్ తో శుభ్రం చేసి కడిగి ఆరబెట్టి మరల నీటిని పట్టుకోవాలి. ఈనెల 31వ తేదీ వరకు డెంగ్యూ వ్యతిరేక మాస ఉత్సవాలు జరుగుతాయి కాబట్టి దోమ పెరుగుదల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీలు, సమావేశాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా డెంగ్యూ జ్వరాల వ్యాప్తిని నియంత్రించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, జీవీఎంసీ , మలేరియా విభాగం సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, యాంటీ లార్వా సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా రైల్వే



- 6 డివిజన్ల డీఆర్ఎంలతో సుధీర్ఘ సమీక్ష
- దక్షిణ మధ్య రైల్వే జీఎంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందీప్ మాథుర్

**విశాఖపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్ :** వర్షాకాలం నేపథ్యంలో రైల్వే అధికారులు క్షేత్ర స్థాయిలో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దక్షిణ కోస్తా రైల్వే (ఎస్.సి.ఓ.ఆర్) జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ అధికారులకు పిలుపునిచ్చారు. విశాఖ కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే (ఎస్.సి.ఓ.ఆర్) జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆరు డివిజన్లకు చెందిన డీఆర్ఎంలు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటును నిశితంగా పర్యవేక్షించాలని, రైలు కార్యకలాపాల సమయపాలనను నిర్ధారించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులతో సహా జోన్ అంతటా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నప్పుడు పని నాణ్యతను మరియు భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని జనరల్ మేనేజర్ సూచించారు. గడచిన కొన్ని సంవత్సరాల కాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ సాధించిన ప్రగతిని మరియు సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసించారు. రైల్వే కార్యకలాపాల భద్రత ఎల్లప్పుడూ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు.

### కొత్త జీఎం నేపథ్యమిదీ...!

ఆయన 1988 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్.ఎస్.ఈ(ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నలింగ్ ఇంజనీర్) కేడర్‌కు చెందినవారు. సందీప్ మాథుర్ విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన నూతన దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యే ముందు, రైల్వే మంత్రిత్వ శాఖలోని రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సిగ్నలింగ్ గా విధులను నిర్వర్తించేవారు. సిగ్నలింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు మరియు విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సందీప్ మాథుర్ వారి ఉద్యోగప్రస్థానాన్ని ఉత్తర రైల్వేలోని అలహాబాద్ డివిజన్ (ఇప్పుడు ఉత్తర మధ్య రైల్వేలోని ప్రయాగ్‌రాజ్ డివిజన్)లో అసిస్టెంట్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్‌గా ప్రారంభించారు మరియు రైల్వే బోర్డు, ఉత్తర రైల్వేలు, ఉత్తర మధ్య రైల్వేలు మరియు ఆగ్నేయ రైల్వేలతో సహా భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌లలో వారి సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక పదవులను నిర్వహించారు. ర%ఝ%ష్సీ డివిజన్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్, ఉత్తర మధ్య రైల్వేలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి వంటి కొన్ని ముఖ్యమైన పదవులలో సేవలందించారు. వారు భారతీయ రైల్వే పరిశోధన విభాగమైన ఆర్.డి.ఎస్.ఓ లో సేవలను అందిస్తున్న సమయంలో భారతీయ రైల్వేలు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ "కవచ్" ఆమోదానికి బృందానికి నాయకత్వం వహించారు. మలేషియాలోని రావంగ్ నుండి ఇపో వరకు డబుల్ లైన్ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించడంలో జీఎం మాథుర్ కు అంతర్జాతీయ అనుభవం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ రైల్వేల సామర్థ్యాలను ప్రదర్శించినందుకుగాను ప్రశంసలు అందుకున్నారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సందీప్ మాథుర్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్, దక్షిణ మధ్య రైల్వే వివిధ శాఖలకు చెందిన ప్రధాన అధిపతులు మరియు ఇతర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ ను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిన నేపథ్యంలో విశాఖ నగర అభివృద్ధి పై, నగర ప్రజలకు కల్పించే మౌలిక వసతులు, అందించే సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై వారు చర్చించుకున్నారు.

# గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్టణం, జూలై 1, మేజర్‌న్యూస్ :** విశాఖ నగరంలో జులై 9వ తేదీన జరగబోవు గిరి ప్రదక్షిణ కు జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం సంయుక్తంగా భక్తుల సౌకర్యార్థం నడక మార్గంలో కావలసిన ప్రతిపాదనలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అధికారులు, సింహాచలం దేవస్థానం ఈ ఓ, కార్యనిర్వహక ఇంజనీరు తో కలిసి లుంబిని పార్క్ బీచ్ ప్రాంతం నుండి వెంకోజి పాలెం, సీతమ్మధార, నరసింహ నగర్, మాధవధార మాధవ స్వామి దేవాలయం, నేషనల్ హైవే, ఎన్ ఎస్ టి ఎల్, లక్ష్మీనగర్, గోపాలపట్నం, సింహాచలం తొలి పావంచా పరిసరా ప్రాంతాలు, అడవివరం జంక్షన్, ముడసర్లోవ,విశాలాక్షి నగర్, తెన్నేటి పార్క్ మీదుగా లుంబిని పార్క్ వరకు గిరి ప్రదక్షిణ నడక మార్గాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ విశాఖ నగరంలో జులై 9వ తేదీన అధిక సంఖ్యలో భక్తులు నడక మార్గంలో గిరి ప్రదక్షిణ లో పాల్గొంటున్నందున జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం చేపట్టవలసిన మౌలిక వసతులు ఏర్పాటు లపై అధికారులకు పలు సూచనలను చేశారు. ముఖ్యంగా లుంబిని పార్క్ బీచ్ ప్రాంతంలో స్నానపు వసతులను, మరుగుదొడ్లను ఏర్పాటుచేసి ఆ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. మార్గంలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా అవసరమైన చోట రోడ్లపై బార్కేడ్లను ఏర్పాటు చేయాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుద్ధ్య కార్మికులను, అవసరమగు డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని, మరీ ముఖ్యంగా నడక మార్గంలో ప్రధాన జంక్షన్ లో అధికంగా మరుగుదొడ్లను, సమృద్ధిగా నీటితో కూడిన డ్రమ్ములను, త్రాగునీటి పాయింట్లను, వైద్య శిబిరాలను,రాత్రిపూట కూడా భక్తులు నడక మార్గంలో వెళ్తున్నందున అవసరమగు చోట్ల కాంతివంతమైన లైట్లను, భక్తుల సౌకర్యార్థమై అవగాహన కొరకు సూచిత బోర్డులను, పబ్లిక్ అడ్రెస్సింగ్ మైక్ సిస్టం లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. గిరి ప్రదక్షణ నడక మార్గంలో భక్తుల సౌకర్యార్థమై నరసింహ నగర్, ఎన్ ఎస్ టి ఎల్ నుండి లక్ష్మీ నగర్ మీదుగా గోపాలపట్నం వరకు, హనుమంతవాక జంక్షన్ వద్ద పూర్తి చేయవలసిన రోడ్లు అభివృద్ధి, విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమగు విద్యుత్ స్తంభాల మార్పుకు ఏపీ ఈపీడీసీఎల్ వారితో సంప్రదించి పనులను పూర్తి చేయాలని సిసిపి ప్రభాకర్ రావు కు, ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. నడక మార్గంలో పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్విరామంగా జరపాలని, అవసరమగు మరుగుదొడ్లను, వైద్య శిబిరాలను, త్రాగునీటిని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ కు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవి ను కమిషనర్ ఆదేశించారు. గిరి ప్రదక్షిణ భక్తుల నడకమార్గానికి సంబంధించి జీవీఎంసీ అవసరమగు చోట్ల మౌలిక సదుపాయాలను ఏర్పాటును చేస్తుందని, మిగిలిన అవసరమగు సదుపాయాలను, ఏర్పాట్లను సింహాచలం దేవస్థానం ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి జీవీఎంసీ అధికారుల సమన్వయంతో ప్రణాళికలను, ప్రతిపాదనలను చేపట్టాలని సింహాచలం దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. త్రినాథరావుకు , కార్యనిర్వాహక ఇంజనీర్ సిహెచ్.వి.రమణకు కమిషనర్ సూచించారు.

## సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన మేయర్



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** వృద్ధులు, దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లను వారి ఇంటి వద్దకే అందిస్తున్నారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 8వ జోన్ 96వ వార్డు పరిధిలోని రాజు చెరువు ప్రాంతంలో వృద్ధులు, దివ్యాంగులకు అందించే సామాజిక పింఛన్లను నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు చొప్పున పింఛన్లను పెంచి అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, పేద ప్రజల అద్భుతయానికి నిరంతరం పాటుపడుతుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ వయో పరిమితి పెంపొందించాలి



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వయో పరిమితిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో సమానంగా 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచాలని వి ఎం ఆర్ డి ఎ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారిని కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా తమకు కూడా పదవి విరమణ వయస్సును పెంచటం వల్ల ఎంతో మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే అథారిటీ సమావేశంలో చర్చించిన తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి వర్యులు శ్రీ నారాయణ గారి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. చైర్మన్ ను కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు రాజు, కిషోర్, రవి కుమార్, నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు తదితరులు ఉన్నారు.

## వయసు నిర్ధారణ పత్రాలు లేక వృద్ధుల అవస్థలు: శ్రీను

**లక్కవరపుకోట, జూలై 1, మేజర్ న్యూస్:** జిల్లా లో పలు గ్రామాలలో దాదాపు 3000 మంది వృద్దులకు వయసు నిర్ధారణ ధ్రువీకరణ పత్రాలు లేక వృద్ధాప్య పెన్సెన్ లు ఆపివేశారని ఆలాగే కొత్త వారు కూడా పెన్సన్ కి దరఖాస్తు చేసుకోలేక పోతున్నారు అని దరఖాస్తు చేసుకున్నా జిల్లా ఆసుపత్రి లో ఆలస్యం చేస్తున్నారని జనజాగృతి సంస్థ ఉత్తరాంధ్ర కన్వీనర్ శీరాపు శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేసారు ఈ సమస్య పై సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశానని ఎల్ కోటలోవిలేకర్లకి తెలిపారు వెంటనే కలెక్టర్ స్పందించి జిల్లా ప్రభుత్వహాస్పిటల్ ద్వారా ఇచ్చే ఈ ధ్రువీకరణ పత్రాల జారీ లో జాప్యం లేకుండా అందజేసేలా చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా విన్నవించినట్లు తెలిపారు

## పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**పాచిపెంట, జూలై 1, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండలం పెద్దవలస పంచాయతీ పరిధిలో గల తెట్టెడువలస గిరిజన గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. పేదల సేవలో భాగంగా ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామంలో స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఐదుగు, బలహీన వర్గాలకు చెందిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు మంత్రి పింఛన్లు అందించారు. "పింఛను పంపిణీ కేవలం సంక్షేమం మాత్రమే కాదు, ఇది ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుంది. చంద్రన్న ఆశయాలను నిలబెట్టుకుంటూ, ప్రతి ఒక్కరి గుండెను గెలుచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోంది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్, పాచిపెంట ఎంపిటిసి పల్లేడ ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పూసర్ల నరసింగరావు, కోరి పల్లి సురేష్, చల్ల కనక, నడిపల్లి మెహర్ బాబా, తదితర నాయకులు కార్యకర్తలు, ఎంపీడీవో బి వి జె పాత్రో, ఆర్ ఐ వెంకటరమణ, సంబంధిత అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## సమాజంలో వైద్యుని పాత్ర కీలకమైనది

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.భాస్కరరావు



**పార్వతీపురం,జూలై1, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకితభావంతో వైద్య సేవలందజేయాలని,రోగుల పట్ల సేవా దృక్పథంతో మెలగాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వైద్యులందరికీ పిలుపునిచ్చారు. డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు,కార్యాలయ సిబ్బంది తో కలిసి వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో వైద్య సేవల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ సమాజంలో వైద్యుని పాత్ర ఎంతోప్రత్యేకమైనది,ఆవశ్యకమైనదనీ,ప్రజారోగ్య శ్రేయస్సుకు ప్రతీవైద్యాధికారి,వైద్యులు కృషి చేయాలని తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడి సామాజిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. జిల్లాలో గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల ఆవశ్యకత చాలా ఉందని ఇప్పటికే చాలా మంది వైద్యాధికారులు,వైద్యులు కృషి చేస్తున్నారని ప్రతీ ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేయాలన్నారు.వైద్య వృత్తి లో అంకిత భావంతో పాటు సేవా దృక్పథం అలవర్చుకుంటే ప్రజలకు మెరుగైన వైద్యం అందడమే గాక,మనకెంతో సంతృప్తి నిస్తుందన్నారు. ప్రజలు సైతం వైద్యులు పట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలని,అటు వైద్యులు ఇటు రోగులు పరస్పరం గౌరవ పూర్వకమైన భావన పెంపొందించుకోవాలన్నారు. వైద్యులపైనా, ఆసుపత్రులపైనా అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా రక్షణ చట్టం అమలు విషయాన్ని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో వైద్యుని పాత్ర ఎప్పటికీ ఇనుమడింప జేసేలా వైద్య సేవలందజేయాలని వైద్యులందరికీ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ రఘు, డాక్టర్ వినోద్, నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ కామేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎలక్ట్రీషియన్ రాజు అంకిత భావంతో పనిచేశారు



**సీతంపేట జూలై 1 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏలో ఎలక్ట్రీషియన్ గా సుమారు 30 సంవత్సరాలు పనిచేసి నేడు ఉద్యోగ విరమణ చేసిన ఎన్ వి ఎన్ రాజుకి ఐటిడిఏ పీవో యస్వంత్ కుమార్ రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రాజు తన విధి నిర్వహణలో అంకితభావంతో, నిబద్ధతతో పనిచేశారని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత తన శేష జీవితం మరింత బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏపీఓ జి చిన్నబాబు, డి డి అన్నదొర, పి హెచ్ ఓ వెంకట్ గణేష్, డిపి ఓ సతీష్, సూపరెండెంట్ అప్పారావు, ఏ టి డబ్ల్యు ఓ మంగవేణి, ఏ టి డబ్ల్యుఓ శ్రీనివాస్ రావు ఐటిడిఏ సహచర సిబ్బంది ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీని పరిశీలించిన ఎంపిడిఓ, ఈఓపిఆర్డి



**సీతానగరం, జూలై 1,మేజర్ న్యూస్:** మండల పరిధి లోని సూరం పేట సచివాలయం పరిధిలో మరిపివలస. సూరం పేట పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమ మును ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్.ఈఓపిఆర్డి వర్మ.మంగళవారం పరిశీలిం చారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి పిల్లి మురళి కలిసి పలువురు పింఛన్ దారులకు పింఛన్లను అందజేశారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్ర మమును త్వరిత గతిన శత శాతం పూర్తిచేయాలని గ్రామ పంచా యతీ కార్యదర్శులకు సూచించారు. పింఛన్లు పంపిణీ చేయగా ఇంకా ఎవరైనా పింఛన్లు తీసుకోని యెడల ఆవివరాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు అందజే యాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో చింతాడ ఆమిని తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన ఐటీడీఏ ఏ పీఓ



**సీతంపేట జూలై 1 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటి డి ఏ పరిధిలోని లాబర, బొమ్మిక ఆశ్రమ పాఠశాల లను ఐటీడీఏ ఏ పీఓ జి చిన్న బాబు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు అనంతరం పిల్లలకు అందిస్తున్న మెనూ ను వంటగది కి వెళ్లి పరిశీంచారు. రానున్న వర్షాకాలం దృశ్యా పిల్లలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని హెచ్ ఎం సూర్యనారాయణకు సూచించారు. బొమ్మిక అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి రికార్డ్స్ పరిశీలించారు.ఏ పీఓ వెంట ఏ టి డబ్ల్యు ఓ మంగవేణి పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి



**సీతానగరం జూలై 1 మేజర్ న్యూస్:** ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26000 చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సంబంధించి ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న వీరికి ప్రభుత్వము కార్మికులుగా గుర్తించి నియామకాలను ప్రభుత్వ చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, ఆరోగ్య రంగానికి జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలి, 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించా లని, తదితర డిమాండ్ ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జూలై 9న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలిపారు. అనంతరం సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశాలు బైరిపూడి పద్మ, ఆర్, లక్ష్మి, రవణమ్మ, సంతోషి, బాలమ్మ, సత్యవతి, పాపమ్మ పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది




**సీతానగరం, జూలై 1, మేజర్ న్యూస్.** మండలంలో బల్లకి స్వాపురం, కొత్తవలసలో గ్రామాలలో ఏవో ఎస్ అవినాష్ ఆదివారంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా ఏవో రైతులతో మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు కౌలు కార్డు చేసుకోవాలని,అలాగే ఎరువులకు సంబంధించి యూరియ, డి. ఏ.పి తగినంత ఉంది అని తెలియజేయటం జరిగింది, అన్నదాత సుఖీభవ సంబంధించి లబ్ధిదారుల జాబితా ప్రకారం రైతులకు జూలై మొదటి వారంలో జమ అవుతుందని తెలపటం జరిగింది. ముఖ్యముగా పంట బీమా కి సంబంధించి వరి పంటకు ఎకరాకు ఎనిమిది వందల రూపాయలు భీమ కవరేజ్ 40 వేలు .ప్రతి పంటకు ఎకరాకు 1923రూపాయలు,భీమ కవరేజ్ 38 వేలు. మొక్కజొన్న పంట ఎకరాకు 334- రూపాయలు,భీమ కవరేజ్ 33 వేల 4 వందల రూపాయలు. అరటిపంటకుఎకరాకు3 వేల36రూపాయలు,భీమ కవరేజ్ 60 వేలు రూపాయలు వస్తుందని ప్రభుత్వం తెలిపినట్టు ప్రీమియం రైతులు చెల్లించి భీమ సౌకర్యాన్ని పొందాలని తెలియజేశారు .




## రావుపల్లి ఆలయాల్లో ప్రత్యేక భజన కార్యక్రమాలు



**గరుగుబిల్లి, జూలై 1, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లో జగన్నాథ స్వామి రధయాత్రలో భాగంగా తొలి దశమి నుంచి ఆవిటి వరకు ప్రతిరోజు సాయంకాలం శ్రీఉమా రామలింగేశ్వర భజన బృందం గురువు అయిన బంకుపల్లి సూర్యనారాయణశర్మ, గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వ రరావు (మహేష్)ల ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు జరుగు తున్నాయి.శ్రీబలబద్ర, సుభద్రదేవి, జగన్నాథస్వామి రధయాత్ర పర్వ దినాలను పురస్కరించుకుని భజన కార్యక్రమమును నిర్వహిస్తున్నామని శ్రీఉమా రామలింగేశ్వర స్వామి భజన బృందం గురువు బంకుపల్లి సూర్యనారాయణ శర్మ తెలిపారు. అదే విధముగా గ్రామంలోని ఆయా వీధుల్లోని రామాలయాలతో పాటు, శ్రీసంతోషిమాత అమ్మ వారి ఆల యం, శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీఅయ్యప్పస్వామి ఆల యాల్లో భజన కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని ఈసందర్భంగా సూర్యనారాయణ శర్మ తెలిపారు.ఈకార్యక్రమంలో భజన బృందం సభ్యులు రమేష్ , చింతాడ తవిటాచారి, త్రినాథ స్వామి, శంకర్రావు, జి సత్యనారా యణ, ఎం శివున్నాయుడు,వై శివు న్నాయుడు,శంకరమ్మ,పరశురాం, బలరాం నాయుడు, దాలినాయుడు, డి సత్యనారాయణ,ఏ పోలి,చింతా ద రుద్రకోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన ఆసుపత్రిని వైద్యకళాశాలకు తరలించండి

### రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించిన ప్రజాసంఘాలు



**విజయనగరం టౌన్, జూలై 1, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా సర్వజన ఆసుపత్రి(జిజీహెచ్)ని గాజుల రేగలో సుమారు 70 ఎకరాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల లో కి తరలించి రోగులకి, సిబ్బంది కి వైద్యులకి న్యాయం చెయ్యాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మంగళవారం పౌర వేదిక జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల రౌండు టెబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వజన ఆసుపత్రిలో ఓపి.ఐపీ లు పెరగటంతో రోగులు, వారి బంధువులు, ఇరుకు గదుల్లో వైద్యం చెయ్యలేక డాక్టర్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొ ఫీసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడున్న ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక అందరూ ఇబ్బందులు పడుతున్నారని భీశెట్టి అన్నారు. జిల్లా పౌరవేదిక నుండి ఒక బృందం ఆసుపత్రిలో జరుగుతున్న సేవలపై ఒక నివేదిక తయారుచేసి జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కి ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కి జిల్లా కలెక్టర్ అంబెద్కర్ కి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కి అందచెయ్యడం జరిగిందని ప్రభుత్వం నుండి పాలకులనుండి చలనం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వైద్య కళాశాల నుండి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది జిజీహెచ్ కి రాలేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం నిధులతో క్రిటికల్ కేర్ కూడా మెడికల్ కాలేజీలోనే నిర్మాణం జరుగుతుందని, 750 బెడ్స్ తో ఆధునిక నిర్మాణాలు అక్కడ జరిగాయని అందుకే వెంటనే సర్వజన ఆసుపత్రిని తరలించి ప్రస్తుతం ఉన్న ఆసుపత్రికి భవనంలో న్యూరో సర్జరీ, న్యూరో మెడిసిన్, నెఫ్రాలజీ, యూరాలజీ, మెడికల్ అంకాలజీ, కార్డియాలజీ,లతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహిస్తూ క్యాన్సర్ రోగులకు ప్రత్యేక వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు, ప్రజాసంఘాల నాయకులు దవడ కొండబాబు, దుక్క చంద్ర శేఖర్, ఇప్పలవలస గోపాలరావు, జాగరపు ఈశ్వర ప్రసాద్,డాక్టర్ పాండ్రంకి వెంకట రమణ, మమ్ముల తిరుపతిరావు,గంటా వీర్రాజు, పతివాడ చంద్రరావు, కృష్ణవేణి, స్వాతి, నాగ భూషనం, అప్పారావు, పి.ఎల్.ఎన్. రాజు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం లో ఒక పండుగ వాతావరణంలో సుపరిపాలనకు తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమం

### పాలకొండ టిడిపి నియెజకవర్గ బాద్యులు పడాలభూదేవి



**పాలకొండ, జూలై 1, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 30 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ బాద్యులు పడాల భూదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి బూత్ సభ్యులు వెళ్లి టీడీపీ ఈ ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాన్ని పంపిణీ చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో సుపరిపాలనకు తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు .మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశానికి నవ్యాంధ్రప్రదేశ్ ను రోల్ మోడల్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో సకాలంలో పింఛన్, వేతనాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లు ఒకేసారి రూ.4 వేలకు పెంచి 64 లక్షల మందికి క్రమం తప్పకుండా ఒకటో తారీఖునే ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీల అమలులో భాగంగా దీపం-2 కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు కోటిపైగా కుటుంబాలకు అందజేశాం. 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం కింద రూ.15 వేలు చొప్పున అందజేశాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. జగన్ రెడ్డి తొలి ఏడాదిలో పింఛన్ ను రూ.250 మాత్రమే పెంచితే... సీఎం చంద్రబాబు గారు మొదటి నెలలోనే పింఛన్ ను రూ.1000 పెంచి రూ.4 వేలు అందజేసి పేదలకు ఆసరాగా నిలబడ్డారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని ఎన్నికల ముందు జగన్ రెడ్డి హామీ ఇచ్చి ఒక్కరికే పరిమితం చేశారు. 42 లక్షల మందికి కుదించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమంది తల్లులకు రూ.15 వేలు చొప్పన తల్లికి వందనం అందజేసింది. 67 లక్షల మందికి ఈ పథకం వర్తింపజేసింది. ప్రతి ఏటా మెగా డీఎస్సీ అమలు చేస్తానని ఎన్నికల ముందు మాటిచ్చి ఒక్క ఏడాది కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను జగన్ రెడ్డి వంచించారు. 16,347 పోస్టులతో డీఎస్సీ భర్తీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టి నిరుద్యోగులకు అండగా నిలిచింది. టీడీపీ ప్రభుత్వం రైతుల నుంచి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది. ఇప్పటివరకు రూ.13 వేల కోట్లకు పైగా చెల్లించడం వైసీపీ హయాంలో ధాన్యం అమ్మిన ఏడాదికి కూడా రైతులకు డబ్బులు జమకాని పరిస్థితి. పైగా వారు పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు ఈ మంచి ప్రభుత్వమే చెల్లించింది. వైసీపీ హయాంలో మత్స్యకారులకు వేట విరామ భృతి రూ.10 వేలు ఇస్తే.. నేడు రూ.20 వేలు చెల్లించి వారికి చేయూతనివ్వడం జరిగింది. ఉచిత ఇసుక విధానాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేసి భవన నిర్మాణ రంగాన్ని గాడిలో పెట్టింది. పేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది అని పాలకొండ టీడీపీ ఇంచార్జ్ పడాల.భూదేవి అన్నారు.

## షష్టి సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు



**బొబ్బిలి, జూలై 1, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం లో వందల సంవత్సరాల చరిత్ర గల శ్రీ దాడితల్లి అమ్మవారి గుడి లో వేంచేసి యున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మంగళవారం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు ఆషాఢ షష్టి పర్వదినం సందర్భం గా ప్రత్యేక అభిషేకాలు , పూజలు జరిగాయి. వారంలో ప్రతి మంగళవారం రోజున ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.

## అన్నదాత సుఖీభవ ఎక్కడ..?



**సీతానగరం జూలై 1 మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో ఉన్న రైతు భరోసా పథకాన్ని,అన్నదాత సుఖీభవగా పేరు మార్చారు తప్ప రైతును ఆదుకోవడానికి మీనమేషాలు లెక్కపెడుతున్నారురని సిపిఎం పార్టీ, సీతానగరం మండల కన్వీనర్ రెడ్డి ఈశ్వరరావు అన్నారు ఈ మేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ . రైతులు పీఎం కిసాన్, రైతు భరోసా లో గతంలో రైతుల ఖాతాల్లో మూడుసార్లు డబ్బులు పడేవని, కూటమి ప్రభుత్వం సంక్రాంతికి ఇస్తామని చెప్పి, ఏప్రిల్ మే అక్టోబర్ అంటూ కాలయాపన చేస్తున్నారని , వ్యవసాయ శాఖ మంత్రి కింజార అచ్చెన్న నాయుడు జూన్ 20వ తేదీన అన్నదాత సుఖీభవ పథకంలో రైతులు ఖాతాల్లో జమ చేస్తామని స్వయంగా పత్రికా ప్రకటనలో తెలిపారు కానీ ఆచరణలో శూన్యమని, పీఎం కిసాన్ కి లింక్ చేయడం వలన అన్నదాత సుఖీభవ మరుగున పడుతుంది, రైతులకు సకాలంలో విత్తనాలు పంపిణీ లేదు ఎరువులు, డీఏపీ అందుబాటులో లేవు, రైతుకు ఇన్పుట్ సబ్సిడీ లేదు, ఎరువులు అందుబాటులో ఉన్న చోట బ్లాక్ లో అమ్ము కుంటున్నారని, జూలై నుండి ప్రభుత్వ అభివృద్ధిపై ప్రసారం చేయాలని ఎమ్మెల్యేలు మంత్రులు తిరగమని సీఎం ఆదేశాలు జారీ చేస్తున్నది అయితే గ్రామాల్లో ఏమని తిరుగుతారని ఆయన ప్రశ్నించారు , తక్షణమే పంటల పెట్టుబడి నిధి కింద ఇస్తామన్న అన్నదాత సుఖీభవ ను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బి, అప్పారావు, ఎం, సింహాచలం, శంకరరావు లు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ పరిశీలించిన ఇంచార్జి ఎంపిడిఓ అర్జునరావు



**గరుగుబిల్లి, జూలై 1,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొంకడివరం గ్రామ పంచాయతీలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమ మును ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాలి అర్జునరావు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు పింఛన్ దారులకు ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అర్జునరావుతో పాటు మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు గ్రామపంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావులు పింఛన్లను అందజేశారు.అనంతరం ఇన్చార్జ్ ఎం పి డి వో అర్జునరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమమును త్వరిత గతిన పూర్తిచేయాలని గ్రామ పంచా యతీ కార్యదర్శులకు సూచించారు. పింఛన్లు పంపిణీ చేయగా ఇంకా ఎవరైనా పింఛన్లు తీసుకోని యెడల ఆవివరాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు అందజే యాల్సి ఉందని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10వేలు జరిమానా



**రామభద్రపురం, జూలై 1,మేజర్ న్యూస్:**డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన సాలూరు చిట్లి వీధికి చెందిన వ్యక్తికి సాలూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ హర్ష వర్ధన్ 10వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఇటీవల స్థానిక పోలీసు స్టేషన్ వద్ద జరిపిన వాహన తనిఖీల్లో ఈ వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టు బడడంతో కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా సోమవారం విచారణ జరిపి జరిమానా విధించారన్నారు. వాహన దారులు మద్యం సేవించి డ్రైవ్ చేయరాదని,అలా చేస్తూ పట్టుబడితే ఇలా జరిమానాలు,శిక్షలు తప్పవని తేల్చి చెప్పారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎంపిటిసి పాలవలస గౌరు



**బాడంగి, జూలై 1, మేజర్ న్యూస్:** బాడంగి మండలానికి చెందిన లక్ష్మీపురం మధుర గ్రామంలోని ఎరుకల పాకల గ్రామంలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీగా గజరాయిని వలస ఎంపిటిసిగా సేవలందిస్తున్న పాలవలస గౌరు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి తో కలిసి వారు అర్హులైన వృద్ధులు వితంతువులు దివ్యాంగులు తదితర లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ, "పింఛన్లు సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు అమలు చేసే ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలలో ఒకటి. అర్హులైన ప్రతీ వ్యక్తికి పింఛన్ అందేలా చూడటం మన బాధ్యత" అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల ప్రయోజనం ప్రతి గిరిజన కుటుంబానికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు పాలవలస గౌరుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విధంగా ప్రతి నెలా నిరంతరంగా పింఛన్లు అందించేందుకు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు

## జూలై నెల జాతీయ డెంగ్యూ మాసోత్సవం

### జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి భాస్కరరావు



**పార్వతీపురం,జూలై1, మేజర్ న్యూస్ :** అవగాహనతో డెంగ్యూ నివారించవచ్చుని,ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు.జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పాల్గొని పలు సూచనలు చేశారు.డెంగ్యూ నివారణలో ముఖ్యంగా మూడు సూత్రాలు పాటించాలని నిల్వ నీటిని గుర్తించడం,వాటిని శుభ్రపరచడం,నీటి తొట్టెలపై మూతలు ఉంచడం ద్వారా డెంగ్యూ దోమల వ్యాప్తిని అరికట్టవచ్చుని తెలియజేశారు.డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం,కళ్ళని కదపనీయని నొప్పి,తీవ్రమైన తల నొప్పి,వాంతులు,కండరాలు కీళ్లనొప్పులు,చర్మంపై ఎర్రని దద్దుర్లు మొదలగు వ్యాధి లక్షణాలు ఉంటాయన్నారు.ఆరోగ్య కేంద్రాల్లో, క్షేత్ర స్థాయిలో డెంగ్యూ ప్రాథమిక నిర్ధారణకు ఎన్ఎస్1 కిట్లు అందుబాటులో ఉన్నాయని తుది నిర్ధారణ పరీక్షలు పార్వతీపురం,పాలకొండ జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఉచితంగా చేయబడును అని తెలిపారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన డెంగ్యూ లార్వా ట్రే ను విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని మలేరియా మరియు వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఫ్రైడే డ్రైడే అందరూ పాటించాలన్నారు. డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా నెల రోజులు పాటు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు,నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వై.మణి, ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, ఏఎంఓ సూర్యనారాయణ,విబిడి కన్సల్టెంట్ రామ చంద్ర,ప్రధానోపాధ్యాయులు వి.వరప్రసాద్,సూపర్వైజర్స్ జయగౌడ్, పుష్ప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల మందికి త్వరలో భాగస్వామి పింఛన్లు

### ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**బొండపల్లి, (విజయనగరం ), జూలై 1, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సుమారు 2 లక్షల మందికి త్వరలో భాగస్వామి (స్పౌస్) పింఛన్లను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. బొండపల్లి మండలం అంబటివలసలో మంగళవారం ఉదయం ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి మంత్రి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ముందుగా విభిన్న ప్రతిభావంతులు గ్రంధి స్వాతి, పి.ఇందిర, పాలూరు తేజ, తాళ్లపూడి దమరులక్ష్మి తదితరులకు వారి ఇళ్లకు వెళ్లి రూ.6వేలు చొప్పున పింఛన్ అందజేశారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, 2019 నుంచి 2024 మధ్య మరణించిన పింఛన్‌దారులు (భార్య లేదా భర్త) పింఛన్‌ను వారి జీవిత భాగస్వామికి ఇవ్వడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇటువంటి సుమారు 2 లక్షల పింఛన్లను త్వరలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 62.82 లక్షల మందికి రూ.2,712 కోట్లు పింఛన్ రూపంలో చెల్లిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 2,70,847 మందికి రూ.114.84 కోట్లను చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పేద పిల్లల చదువు కొనసాగేందుకు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా దూసుకుపోతోందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిపిఎం రవికుమార్, ఎంపిడిఓ గిరిబాల, తాహసీల్దార్ రాజేశ్వర్రావు, ఏపిఎం కె.పెంటంనాయుడు, కోరాడ కృష్ణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కన్నంపేట గ్రామంలో మెడికల్ క్యాంప్





**మక్కువ, జూలై 1(మేజర్ న్యూస్) :** మండలంలో కన్నంపేట గ్రామంలో మంగళవారం నాడు మక్కువ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. వర్షాకాలం కారణంగా గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని స్వయంగా పరీక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల రక్షిత మంచినీటి పథకం ట్యాంకు ను వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణతోపాటు ఇంచార్జ్ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ , గ్రామీణ రక్షిత మంచినీటి పథకం సహాయక ఇంజనీర్ జోగారావుతో కలిసి పరిశీలించారు. తాగునీటి సరఫరా లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేసి క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టారు. **పారిశుధ్య పనులు పరిశీలన :** రోజువారి చెత్త సేకరణలో భాగంగా కన్నంపేట , ఎం వెంకంపేట గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను మక్కువ ఇంచార్జ్ ఎంపీడీవో ఎం సూర్యనారాయణ మంగళవారం నాడు పరిశీలించారు.

## రామ లక్ష్మణ మూర్తి 94వ జయంతి



**తెర్లాం జూలై 1 (మేజర్ న్యూస్):** గ్రంథాలయ ఉద్యమకారుడు రామ లక్ష్మణ మూర్తి 94వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు . స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రామలక్ష్మణుమూర్తి చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఏర్పాటకు ఉద్యమకారుడు రామ లక్ష్మణ్ మూర్తి ప్రథముడని కొనియాడారు. అలాగే గ్రంథాలయాల కోసం ఎనలేని సేవలు అందించి కీర్తి నార్జించారనీ కొనియాడారు. గ్రంథాలయాలు ఏర్పాటు వలన ప్రతి ఒక్కరికి జ్ఞానం విజ్ఞానం కలుగుతుందని అందుకు వాటిని పెంపొందించే దిశగా అడుగులు వేయాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల పట్ల మక్కువ చూపి పుస్తక పఠనం చేయాలని ఆయన కోరారు అనంతరం ఆయన జన్మదిన వేడుకలలో భాగంగా పిల్లల చేత పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వేడుక నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు ఉన్నారు.

## వైద్యులు....ఆరోగ్య సంరక్షణలో నిస్వార్థ సేవకులు

### రోటరీ జిల్లా అధ్యక్షులు జెసి రాజు



**బొబ్బిలి, జూలై 1, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్య సంరక్షణలో నిస్వార్థంగా సేవలను అందించి జీవితం పట్ల నమ్మకాన్ని ,ఆశను కలిగించేవారు వైద్యులే నని రోటరీ జిల్లా అధ్యక్షులు,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవ నేపథ్యంలో మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న హాస్పిటల్ సూపర్ డేంటెం ట్ డాక్టర్ శశి భూషణ రావు, పోస్టుమార్టం విభాగం వైద్యులు డాక్టర్ సంతోషి తో పాటు తొమ్మిది మంది వైద్యులకు ,వారు పేదలకు అందిస్తున్న వైద్యసేవలను అభినందిస్తూ రోటరీ క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీ హరి, కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో కార్యకమాన్ని ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులకు పుష్ప గుచ్చాలను అందించి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు జె సి రాజు మాట్లాడుతూ వైద్య సమాజంచేసిన సేవలను, డాక్టర్ బి సి రాయ్ వైద్య రంగంలో చేసినసేవలను స్మరించుకుంటు ప్రతి సంవత్సరం జులై ఒకటిన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. వైద్యులు దేశ ఆరోగ్య సంరక్షణకు వెన్నెముకలాంటివారని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో కీలకం వైద్యులేనని అన్నారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించటం గౌరవించడం మన భాధ్యత అని అన్నారు. మనిషి ప్రతి దశలో వైద్యుడు ,వైద్య సేవలు అవసరమని ప్రాణం పోతున్న సమయంలో ప్రాణం పోసేవారు వైద్యులని అందుకే వారిని వైద్యో నారాయణ హరి అని అన్నారన్నారు. అలాగే పట్టణంలో ఉన్న ఎన్ అర్ ఐ హాస్పిటల్ వైద్యులకు, మెడికల్ అసోసియేషన్ బొబ్బిలి విభాగం అధ్యక్షులు డాక్టర్ గుల్ల రామ్ నరేష్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ కే వి అప్పారావు (కంటి డాక్టర్) లను సత్కరించి అభినందనలు తెలియచేశారు.ఈ సమావేశంలో రోటరీ ప్రతినిధులు కమ్యూనిటీ చైర్ డాక్టర్ సజ్జ అప్పల రాజు, కార్యనిర్వహణ కార్యదర్శి కె రామకృష్ణ తదితరలు పాల్గొన్నారు.

# వైభవంగా హిరాపంచమి మహోత్సవం



**గుమ్మలక్ష్మీపురం, జూలై 1 (మేజర్ న్యూస్):** జి ఎం వలస మండలం, చినమేరంగి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో భాగంగా మంగళవారం హిరాపంచమి మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామికి లక్ష్మీదేవి పిలుపుకు రావడం, జగన్నాథ స్వామి లక్ష్మీదేవిల సంవాదం పురాణ కాలక్షేపం జరిగింది. గుండిచ మండపంలో హిరా పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపినట్లు ఆలయ ప్రధాన పూజారి గిరిధర పాత్రో తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం తొమ్మిది రోజులు పాటు జరుగుతుందని, నేటికీ ఐదు రోజులు పూర్తి అయ్యాయని ఆయన తెలిపారు. జులై 5వ తేదీన మారు రథయాత్ర జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతిరోజు గుండిచ మండపం వద్ద భజన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నరసింహ అవతారంలో శ్రీ జగన్నాథ స్వామి మంగళవారం దర్శనం ఇచ్చారు. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా యుగంధర్



**పాచిపెంట, జూలై 1, మేజర్ న్యూస్:** పాచిపెంట మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా గూడేపూ యుగంధర్, పార్టీ ప్రధాన కార్యదర్శిగా మతల బలరాం లను మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో పాచిపెంట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన టిడిపి మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్ ప్రధాన కార్యదర్శి మతల బలరాములను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్ మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో మమేకమై మండల అభివృద్ధి కొరకు పాటు పడతానని అన్నారు.

# పండ్ల తోటల పెంపకంపై దృష్టిసారించాలి



**రామభద్రపురం, జూలై 1 మేజర్ న్యూస్:** మండలంపథకం కింద మంజూరైన పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలని ఏపీడీ రమామణి సూచించారు. మండలంలోని కొత్తరేగ, పాతరేగ గ్రామాల్లో ఉపాధిహామి పథకం పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది పండ్ల తోటల పెంపకం కింద లక్ష్యాలను పూర్తి చేయడానికి సిబ్బందికి కృషి చేయాలన్నారు. అలాగే ఫారంఫాండ్స్, కంపోస్టు ఫిట్స్ పనులు పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటి వరకు జరుగుతున్న పనులపై ఆమె ఆరా తీశారు. ఈ నెల 10వ తేదీలోగా పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో త్రినాధరావు, ఈసీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# పేదల ముఖంలో ఆనందమే ప్రభుత్వ ధ్యేయం



**గరుగుబిల్లి , జూలై 1, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క పేదవాని ముఖంలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని...అందుకు తగ్గట్టుగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ లు అందజేయడం జరుగుతోందని సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)అన్నారు.మండల పరిధి లోని సంతోషపురం గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన తిర్లింగి గంగులుకు నూతనంగా మంజూరు అయిన దివ్యాంగుల పింఛన్ తో పాటు,ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.అనం తరం జరిగిన సమావేశంలో సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబా బు)మాట్లాడుతూ ప్రతీ నెల 1వ తేదీన పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు.అయితే ఒకటవ తేదీ ఆదివారం పడితే ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. పేదల పెన్నిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొ న్నారు. అదేవిధంగా రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ లు అందజేయడం జరుగు తుందన్నారు.పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పింఛన్లను పెంపుదల చేయడం జరిగిందని రాంబాబు చెప్పారు.ఈ కార్యక్రమంలో గాడి వెంకటనాయు డు, కిల్లాడ తిరుపతిరావు,నల్ల అప్పలనాయుడు,నగిరెడ్డి వెంకట నాయుడు, తదితరులు పాల్గొన్నా రు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.1.40 లక్షలు జరిమానా



**మక్కువ, జూలై 1(మేజర్ న్యూస్) :** మద్యం తాగి వాహనాలు నడిపిన 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి సాలూరు జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో మంగళవారం హాజరు పరచడం జరిగిందని మక్కువ ఎస్ఐ ఎం వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు సాలూరు జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు కేసులో పట్టుబడిన ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వంతెన 14 మందికి 1లక్షా ,40 వేల రూపాయలు జరీమాన విధించినట్టు ఎస్సై తెలిపారు. రెండవసారి మద్యం సేవించి వాహనాలను నడిపి పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్సు శాశ్వత కాలం సస్పెండ్ చేయడమేగాక , జైలుశిక్ష కూడా విధించబడునని కోర్టు వారు హెచ్చరించినట్టు ఎస్సై, ఎం వెంకటరమణ తెలిపారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## బాడంగి తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులు త్వరగా భర్తీ చేయాలి

**బాడంగి, జూలై 1, మేజర్ న్యూస్:** ప్రస్తుతం బాడంగి తహశీల్దార్ కార్యాలయంలో మూడు పోస్టుల్లో రెండు ఖాళీగా ఉండటంతో కార్యాలయ నిర్వహణలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా, జూనియర్ అసిస్టెంట్-కమ్-టైపిస్ట్ పోస్టులో పనిచేస్తున్న ఉద్యోగి గత కొన్ని నెలలుగా బొబ్బిలి ఆర్డీవో కార్యాలయానికి డెప్యూటేషన్ పై వెళ్లారు ఈ పరిణామంతో తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు పూర్తిగా ఖాళీగా ఉన్నాయి. దీనివల్ల పౌరులకు సేవల అందకపోవడంతో పాటు, కార్యాలయ పనితీరు ప్రభావితమవుతోంది. ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు,అధికారిక పత్రాల ప్రాసెసింగ్, పట్టాదారు పాసుబుక్కులు, ఇంటికుమీద రిజిస్ట్రీల పనులు, పౌర సేవల డాక్యుమెంట్ల నిర్ధారణ, వంటి అనేక ముఖ్య సేవలు ఆలస్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రజాప్రతినిధులు, స్థానికులు కోరుతున్నారు.సిబ్బంది కొరత తీర్చడానికి సంబంధిత శాఖలు గమనించి, త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలి



**గరుగుబిల్లి, జూలై 1, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీలో పరిధిలోని ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు ప్రతిరోజు అందజేయాలని మండల పరిధిలోని శివ్వాం గ్రామపంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ అన్నా రు. మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో మంగళవారం తడి చెత్త, పొడి చెత్తను అందజేయాలని పేర్కొంటూ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేసిన అనంత రం డంపింగ్ యార్డ్ కు తరలించి వేరు చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధముగా ప్రస్తుతం గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. మంచినీటి బోరు బావులు సమీపం లో మురుగునీరు నిలువ ఉండ కుం డా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్ళించడం జరుగు తుందన్నారు.దోమల నివారణకు పంచాయతీ పరిధిలోని పక్కా కాలు వల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్, ఫినా యిల్ ,వేయించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు.

# కోట్ల ఇలకాలో కొవ్వాడకు హరితహారం

## అత్యంత ఖరీదైన మొక్కలను నాటి పచ్చదనాన్ని నింపేందుకు కోట్ల శ్రీకారం



**పూసపాటిరేగ, జూలై 1, మేజర్ న్యూస్:** పుడమి తల్లికి రహదారులు ఏర్పాటుతో పంచాయతీ స్వరూపమే మారిపోయిన ఆ ప్రాంతం తాజాగా అత్యంత ఖరీదైన మొక్కలను నాటి పంచాయతీని సుందరీకరణ హరితహారంగా మార్చేందుకు కోట్ల తనదైన శైలిలో శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన పూసపాటిరేగకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొవ్వాడ పంచాయతీ మౌలిక వసతులు అయిన తాగునీరు, అపర భగీరథ పథకమైన ఇంటింటి కొళాయిలు, క్రీడా మైదానం, స్వర్గధామాలు ఒక ఎత్తు అయితే కొవ్వాడ పంచాయతీకి జాతీయ రహదారులను కలుపుతూ అనుసంధానించే విశాలమైన రహదారులు స్థానిక సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు అద్భుతంగా తీర్చిదిద్దారు. గతంలో జరిగిన ప్రకృతి విలయతాండానికి హుదూద్ వలన జరిగిన నష్టాన్ని నివారించే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ మొత్తం హరితహారం గా తీర్చిదిద్దేందుకు రఘు తన సొంత సొమ్మును వెచ్చించి కడియం నుంచి తొమ్మిది రకాల అత్యంత ఖరీదైన మొక్కలను రప్పించి గ్రామస్తులు, వార్డు సభ్యులు, రఘు యువసేన బృందం ప్రహసనంగా వచ్చి మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పంచాయతీ పరిధిలో ఉన్న మూడు స్వర్గధాములతో పాటు 12 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న రహదారులకు ఇరువైపులా రెండు మీటర్లకు ఒక మొక్క చొప్పున నాటి పంచాయతీని సుందరీకరణగా, హరితహారం గా తీర్చిదిద్దే విధంగా పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ పరిసర ప్రాంతాల్లో కాలుష్యాన్ని అరికట్టే విధంగా అత్యంత ఖరీదైన మొక్కలైన భుజంగేరియా, గ్రీన్ మిర్చి, ఓల్డ్ మిర్చి, టికో ఫామ్, రాయల్ ఫామ్, తలేమిరియా, ఫోనో కార్పస్,, టెంపుల్ ట్రస్ వంటి వేలాది మొక్కలను నాటడం ద్వారా పంచాయితీనే హరితహారంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హరితవన ప్రేమికుడు కోట్ల రఘు పేర్కొన్నారు.

## కీర్తిశేషులు బొరిగి రాఘవులు స్మారక శాశ్వత విద్యా కానుక పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, జూలై 1 (మేజర్ న్యూస్):** కీర్తిశేషులు బొరిగి రాఘవులు, ఈశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు బొరిగి సీతారాం(రిటైర్డ్ డివిజనల్ ఇంజనీర్, టెలికం) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా 3000/-, 2000/-,1000/- నగదు తో పాటు మెమెరోలను మంగళవారం అందజేశారు. ఈ పథకం కోసం సీతారాం 1లక్ష రూపాయలు డిపాజిట్ చేశారు.ఇకనుండి శాశ్వతంగా దానిపై వచ్చే వడ్డీతో ఈ బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ, ఈ విధంగా విద్యార్థుల్ని ప్రోత్సహించడం అభినందనీయమని, ఇటువంటి ప్రోత్సాహకాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యతో పాటు విలువలను కూడా పెంచుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు సీతారాం, సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.రాజేష్ లు నగదు మరియు మెమెంటోలను అందించగా, ఈ విద్యార్థులకు వర్తక వైశ్య సంఘ సభ్యులు సంఘాల తరఫున ప్రత్యేక బహుమతులను వేరు వేరుగా అందజేశారు. అలాగే పాఠశాల తరఫున పాఠశాల కోసం లక్ష రూపాయలు డిపాజిట్ చేసిన సీతారామకి పాఠశాల హెడ్మాస్టర్ మరియు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీముడు, వైశ్య వర్తక సంఘం నాయకులు బి.ఆనందరావు, బి.వెంకటరావు, కే. మన్మధరావు, కే.సూర్యం, బి. తిరుపతిరావు, జి.హరి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

## క్షేత్రస్థాయిలో సుపరి పాలనపై

# ఇంటింటి కార్యక్రమం నిర్వహించాలి



**పూసపాటిరేగ, ఆగస్టు 1, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బుధవారం నుంచి బూత్ స్థాయిలో ఉన్న ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలకు నెల్లిమర్ల తెదేపా ఇన్చార్జ్, మార్కెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు దిశా నిర్దేశం చేశారు. పూసపాటిరేగ తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఎండి నజీర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బంగార్రాజు సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలనలో సుపరిపాలన తొలి అడుగు అన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బంగార్రాజు కార్యకర్తలకు, నాయకులకు మార్గ నిర్దేశం చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బూత్ స్థాయి నాయకులతో పాటు క్లస్టర్ ఇన్చార్జిలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెదేపా పోర్టల్ లో మై యాప్ డౌన్లోడ్ చేసుకొని ప్రతిరోజు 35 నుంచి 50 ఏళ్ల వరకు కలిసి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వివరించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. మొఖం చాటు వేసిన ముఖ్యనాయకులు: నియోజకవర్గస్థాయి తెదేపా సమావేశానికి ముఖ్య నాయకులంతా మొఖం చాటేసి డుమ్మా కొట్టారు. పార్టీ రాష్ట్రస్థాయి పదవులు ఉన్న మహంతి చిన్ననాయుడు తో పాటు పతివాడ తమ్మి నాయుడు, సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మండలానికి చెందిన కంది చంద్రశేఖర్, పతివాడ అప్పలనారాయణ డుమ్మా కొట్టడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. తెలుగు తమ్ముళ్ల అంతర్గత విభేదాలే కారణమా అన్న అనుమానాలు కూడా వినిపించడం గమనార్హం.

## సకాలంలో వైద్య సేవలు అందించిన ప్రతీ వైద్యులకు నిజమైన ఘన కీర్తి



**సీతంపేట, జూలై 1 (మేజర్ న్యూస్):** సీతంపేట ఏరియా సూపరెండెంట్ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం సీతంపేట ఏరియా ఆసుపత్రి లో సహచర వైద్య సిబ్బందితో డాక్టర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు సూపర్ రెండేండెంట్ బి శ్రీనివాస రావు తోపాటు డి వి శ్రీనివాస, బి. శ్రీనివాస్, ఏ ఉష, కే రాజేష్, ఐ కోటేశ్వరరావు, దిలీప్ కుమార్ జస్వంత్ తదితర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## కరీఫ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన



**లక్కవరపుకోట, జూలై 1, మేజర్ న్యూస్:** మండలం లోని గంగుబూడి తామరాపల్లి గ్రామా లలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఎల్ కోట మండల వ్యవసాయ అధికారి హరి కృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ఖరీఫ్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ వరి విత్తుకునే రైతులు అందరూ వ్యవసాయ శాఖ వారు అందించిన సూడోమోనాస్ తో తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని ఈ విధంగా చేయడం వలన వరి కి ఆశించే తెగులు చీడ పీడల నుంచి తట్టుకోగలవుంది అని ముఖ్యంగా అగ్గి తెగులు, పొడ తెగులు ఆశించుట తగ్గుతుంది అని వివరించారు అలాగే కౌలు రైతులు ను ఉద్దేశించి పలు సూచనలు చేశారు కౌలు కార్డులు తప్పనిసరిగా చేయించుకోవాలని, వాటి వలన పంట నష్ట పరిహారం, పంట రుణాలు, ధాన్యం కొనుగోలు మొదలగు వాటికి ఉపయోగ పడుతుంది అని తెలిపారు ,వరి నారు మడిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి మరియు ఎరువులు యాజమాన్యం పై విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామవ్యసాయ సహాయకులు, వెటర్నరీ అసిస్టెంట్ , గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొనడం జరిగినది

## డా. బి వి పట్టాభిరామ్‌కు మృతికి సంతాపం



**విజయనగరం టౌన్, జూలై 1, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఇంద్రజాలికులు, హైప్నోటిస్ట్, సైకాలజిస్ట్ డా. బి వి పట్టాభిరామ్ ఈరోజు ఆకస్మాత్తు గా గుండెపోటుతో వారి స్వగృహ మందు, హైదరాబాద్ లో మరణించారు. వారి ఆత్మకు ప్ర గాడ సంతాపం తెలియజేస్తూ పట్టణ ప్రముఖ ఇంద్రజాలికులు శ్రీ చారి, వారి కుమార్తెలు మౌనిక మరియు సుస్మిత లు ప్రగాఢ సంతాపం తెలియజేసారు. వారితో ఉన్నా అనుబందాన్ని తలచుకుంటూ వారు చేసిన సేవలు, వారు నేటి తరానికి అందించిన సహకారం మరువ లేనిదని కొనియాడారు. ఇంద్రజాల రంగం లో ఒక దిగ్గజం.. మాణిక్యం కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం- సుపరిపాలనకు తొలి అడుగు

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి





**పాచిపెంట/ సాలూరు, జూలై 1, మేజర్ న్యూస్:** "ఇంటింటికి తెలుగుదేశం – సుపరి పాలనకు తొలి అడుగు" అను కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ,గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి సాలూరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ఏడాది కాలంలో ప్రజల సమస్యలను ఎంత వరకు పరిష్కారించారని అందరిని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలను పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఒక్కొకటిగా వారి సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు ప్రజా సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ముందుకు వెళ్ళాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య విధి విధానాలు గురించి మాట్లాడుతూ గత ప్రభుత్వం తాలుక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నాయకులకు తెలియచేశారు. ప్రభుత్వ పనితీరు మరియు ప్రజల సమస్యలపై అన్ని సమయాలలో అందుబాటులో ఉంటున్న మంత్రి సంధ్యారాణి అంకిత భావానికి హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు.

## భక్తి శ్రద్దలతో పట్టాలమ్మకి పూజలు



**లక్కవరపుకోట, జూలై 1, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సంఘం వీధిలో వెలసిన గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయంలో వేద పండితులు అక్కా జ్యోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు అలాగే అమ్మ వారికి ప్రత్యేక హారతి ని సమర్పించారు ఈ సందర్భంగా అమ్మ వారి లీలా విశేషాలు మంగళవారం నాడు మాత్రమే అధిక శాతం పూజలు అమ్మ వార్లకు ఎందుకు చేస్తారు ఏ ఏ దేవత కి ఏ రోజుల్ల ఎలా పూజిస్తే అమ్మ వారి కరుణ పొందవచ్చు అనే విషయాలు భక్తులకి శ్రీ హరి శర్మ వివరించారు అమ్మ అనే పిలుపు లో ఎంతో మహాత్తు దాగి ఉందని ప్రపంచంలో ఏ జీవికి అయినా అమ్మా అనే పిలుపు సూపరిచితమే అని అందుకే దేవతలను అమ్మ గా తలచి పూజిస్తే మన అమ్మ ఎంత దయ ప్రేమ చూపిస్తుందో ఆ జగన్మాత అమ్మల గన్న అమ్మ అంత కంటే ఎక్కువ ప్రేమను కరుణను భక్తుల పై చూపిస్తుంది అని నిజమైన భక్తి ని నమ్మకాన్ని ఆర్తి ని ఎవరు చూపిస్తారో వారి కి తోడుగా అమ్మ వారు తోడుగా ఉంటారన్నారు

## వర్షంలో పెన్షన్లు పంపిణీ చేసిన

# స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మంగళవారం ఉదయం 6 గంటల నుండి 26వ వార్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. భోరున వర్షం కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా అవ్వ తాతలకు సచివాలయ సిబ్బందితో కలిసి వార్డులోని ప్రతి ఇంటింటికీ స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదవారి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేద కుటుంబానికి రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఇది ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు. ఒకటో తేదీ సెలవు రోజుగా ఉన్నపుడు ముందురోజే పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పాత ప్రభుత్వంలో వాలంటీర్ల ఆధారంగా వారం రోజులపాటు సాగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పుడు వాలంటరీ వ్యవస్థ లేకుండానే ఒకే రోజులో 98 శాతం అందించిన తీరు ప్రభుత్వ పరిపాలన సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, వార్డు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే



**వి మాడుగుల, జూలై 1, మేజర్‌న్యూస్:** మంగళవారం మాడుగుల లో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కాంపెయిన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని సూపర పాలన తొలి అడుగు కార్యక్రమం గురించి కార్యకర్తలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కార్యక్రమల ను ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు మండల ప్రధాన కార్యదర్శి ఉండు దేవుడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు కన్వీనర్లు బూత్ ఇంచార్జీలు ఇంచార్జిలు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ‘తానా’ ఫౌండేషన్ ట్రస్టీగా సతీష్ మేకా

**పదవీ కాలం నాలుగేళ్లు**

**విశాఖ వాసికి అమెరికాలో అరుదైన గౌరవం**



**విశాఖపటనం, జూలై 1, మేజర్‌సూర్య:** అమెరికాలో స్థిరపడిన విశాఖ వాసి సతీష్ మేకాకు ప్రపంచంలోనే అతి పెద్ద దేశం అమెరికాలోనూ గొప్ప గౌరవం లభించింది. ప్రతిష్ఠాత్మక ‘తానా’కు ఆయన ఫౌండేషన్ ట్రస్టీగా నియమితులయ్యారు. 2025నుంచి 2029వరకు (నాలుగేళ్ల పాటు) ఆయన ఆ పదవిలో ఉంటారు. తానా ఎలక్షన్ కమిటీ, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కలిపి సతీష్ మేకాను ఈ పదవికి ఎంపిక చేశారు. ఇదిలా ఉంటే 2027లో జరగనున్న తానా 50వసంతాల స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించే పాలకవర్గంలోనూ తనను ఈ పదవికి ఎంపిక చేసిన తానా బోర్డు అఫ్ డైరెక్టర్స్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ సతీష్ ఈ సందర్భంగా ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. తానా అభివృద్ధికి, అమెరికాలోని తెలుగు వారికి సహాయ సహకారాలు అందించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు అన్ని విధాలా సహకరిస్తున్న తానా కార్యవర్గానికి, సభ్యులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పండుగలా అల్లూరి జయంతి



**విశాఖపటనం, జూలై 1, మేజర్‌న్యూస్:** భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేసే ప్రతిపాదన తొందర్లోనే కార్యరూపం దాల్చనున్నట్టు చెప్పారు. అలాగే భీమిలి మెయిన్ రోడ్డు.. బీచ్ రోడ్డు.. నరసింహ స్వామి ఆలయం రోడ్డు.. విస్తరణ పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. భవిష్యత్ భీమిలి అభివృద్ధిపై విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామన్నారు. అంతకు ముందు అల్లూరి మ్యూజియాన్ని, సమీపంలో అభివృద్ధి చేయాల్సిన చెరువు ప్రాంతాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు పుట్టిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో ఆయన 128 వ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 4 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే జయంతి ఉత్సవానికి టూరిజం మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. పాండ్రంగిలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉండగా ప్రతి ఏటా అల్లూరి జయంతిని పండుగలా నిర్వహించామని, కూటమి ప్రభుత్వంలో దాన్ని కొనసాగించి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అల్లూరిని గౌరవించుకుంటామని వెల్లడిరచారు. అసంపూర్తిగా ఉన్న అల్లూరి మ్యూజియం.. చెరువు సుందరీకరణ.. గ్రానైట్ బెంచీలు.. వాకింగ్ ట్రాక్.. బుద్ధుడి విగ్రహం.. విద్యుత్ దీపాలంకరణ.. వంటి పనులు పూర్తి చేయడానికి రూ.2.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశామన్నారు. నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని, పెండిరగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టూరిజం అధికార యంత్రాంగం కాంట్రాక్టర్ కు చెప్పారని తెలిపారు. పాండ్రంగి అల్లూరి మ్యూజియం.. అనంత పద్మనాభస్వామి ఆలయం.. పొట్నూరు శ్రీకృష్ణ దేవరాయల విజయ స్తూపం.. 2 వ విజయరామరాజు సమాధి.. గుడిలోవ రంగనాథస్వామి దేవాలయం.. అయిదు ప్రాంతాలను కలిపి ఒక సర్క్యులర్ టూర్ గా డిజైన్ చేయాలని టూరిజం అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్టు వచ్చాక శరవేగంతో అభివృద్ధి వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత భీమిలి, ఆనందపురం పరిసర ప్రాంతాలు ఊహించని వేగంతో అభివృద్ధి చెందుతాయని గంటా చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చామని ఆయన పేర్కొన్నారు. స్కూల్ పిల్లలకు రూ.15. వేలిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒకరికి మాత్రమే ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్టు ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చామన్నారు. మంత్రి నారా లోకేష్ విశాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ.. గ్లోబల్ ఐటీ హబ్ గా తీర్చి దిద్దుతున్నారని చెప్పారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

# గురువారం వైఎస్ఆర్ సీపీ జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశం




## వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు చిన్న శ్రీను

**విజయనగరం టౌన్ జూలై 1, మేజర్ న్యూస్:** గురువారం నాడు జరిగే వైఎస్ఆర్ సీపీ జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేషానికి ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు చిన్న శ్రీను కోరారు. సోమవారం విజయనగరం ధర్మ పురి తన క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించిందనీ చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ, రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ బాబు షూ్యరిటీ – మోసం గ్యారెంటీ పేరుతో వైయస్సార్‌సీపీ 5 వారాల బృహత్తర కార్యక్రమం చేపడు తుందన్నారు. దీనికి సంబంధించి క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ చేశారు. ఇంటింటికీ దాన్ని చేర్చేలా కార్యక్రమాన్ని గురువారం జరగబోయే వైఎస్ఆర్సిపి జిల్లా విస్తృతస్థాయి సమావేశం లో ప్రారంభం చేస్తామన్నారు. విజయనగరం జగన్నాథ ఫంక్షన్ హాల్లో విస్తృతస్థాయి సమావేశం కార్యక్రమాన్ని జిల్లా వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కే వి వి సూర్యనారాయణ రాజు, అనంత, నరసింహమూర్తి, నెక్కల నాయుడు బాబు, సిరిపురపు జగన్,వల్లి రెడ్డి శ్రీను, పతివాడ సత్యనారాయణ,బూర్ల నరేష్, బంగారు నాయుడు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, వైస్సార్సీపీ అంగన్వాడి విభాగ అధ్యక్షులు కృష్ణవేణి పాల్గొన్నారు

# ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ జ్వరాల నియంత్రణ సాధ్యం

**విశాఖపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** పగటిపూట కుట్టే దోమల ద్వారా డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుందని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మలేరియా కెవిఎస్ ప్రసాదరావు జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు పెరగకుండా తీసుకోవలసిన



జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి వారి భాగస్వామ్యంతో నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీటిని నిల్వ చేసే కుండీలు గోళాలు సంపులు ట్యాంకులు నీటినీ నిలువ చేసే పాత్రలు వారానికి ఒకరోజు ఖాళీ చేయించి మరల పట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. ఈ నివారణ పద్ధతులు ప్రజలు పాటించేలా సిబ్బంది ప్రతి ఒక్కరు కృషి చేయాలి. నీటి నిల్వలపై మూతలు లేదా గుడ్డ కట్టేలా చూడాలి. నీటిని నిల్వ చేసే డ్రమ్ములు కుండీలు కొబ్బరి పీచు లేదా స్క్రబ్బర్ తో శుభ్రం చేసి కడిగి ఆరబెట్టి మరల నీటిని పట్టుకోవాలి. ఈనెల 31వ తేదీ వరకు డెంగ్యూ వ్యతిరేక మాస ఉత్సవాలు జరుగుతాయి కాబట్టి దోమ పెరుగుదల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీలు, సమావేశాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా డెంగ్యూ జ్వరాల వ్యాప్తిని నియంత్రించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, జీవీఎంసీ , మలేరియా విభాగం సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, యాంటీ లార్వా సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నిల్వలు కనిపెట్టేందుకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు



**టెక్కలి, జూలై 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాలు అక్రమ నిల్వలు, క్రయ విక్రయాలు,రవాణాని అరికట్టే చర్యలు లో భాగంగా మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు జిల్లాలో టెక్కలి అర్బన్ పోలీసు స్టేషన్ ఎస్సై రాము వారి పరిధిలో పోలీసు జాగిలాం కెనైన్ తో అనుమానిత ప్రదేశాలు,రైల్వే స్టేషను, ముఖ్య కూడలి, దుకాణాలు, వాహనాలు తనిఖీలు చేపట్టి, బస్ స్టేషన్ లలో అనుమానం ఉన్న ప్రయాణికులు లగేజి బ్యాగల్ క్షుణ్ణంగా పరిశీలించి గంజాయి,ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా,నిల్వలను గుర్తించేందుకు సోదాలు నిర్వహించి పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. దుకాణాలు, వాహనాలు లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి గంజాయి అక్రమ నిల్వలు, క్రయ విక్రయాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు జిల్లా పోలీసులు చేపడుతున్నారు.

# బిజెపి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



**టెక్కలి, జూలై 1, మేజర్‌న్యూస్:** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ మాధవ్ ఏపీ బీజేపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ఇన్చార్జ్ పిసీ మోహన్ ప్రకటించారు. దీంతో మంగళవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చని అందించి దుస్సాలువతో సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మాధవ్ ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ వో పీ అర్ డీ గా సీతా మహాలక్ష్మి



**చింతపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఈ వో పీ అర్ డీ గా సీతా మహాలక్ష్మి నియమితు లయ్యారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సాధారణ బదిలీలలో భాగంగా చింతపల్లి ఈ వో పీ అర్ డీ శ్రీనివాసరావు అచ్యుతాపురం మండలానికి బదిలీ కాగా ఆ స్థానంలో మాకవరపాలెం మండలానికి చెందిన ఈ వో పీ అర్ డీ సీతా మహాలక్ష్మి ని చింతపల్లి మండల పరిషత్ ఈ వో పీ అర్ డీ గా నియమించారు. దీంతో ఆమె మంగళవారం చింతపల్లి ఈ వో పీ అర్ డీ గా బాధ్యత లు స్వీకరించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మండ ల అభివృద్ధికి మండలపరిషత్ ఉద్యోగులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమ న్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం



**పాతపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** "రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే మాటను వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం నిజం చేసింది". రైతులకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేని స్థితిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి అన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాని స్పష్టం చేశారు. "మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అత్యంత పారదర్శకతతో పాలన చేశారు. రైతుల సంక్షేమం పట్ల తన నిబద్ధతను నిరూపించుకున్నారు," అన్నారు. "ఆయన పరిపాలనలో రైతులు తమ ఉత్పత్తులకు సరసమైన ధరలను పొందారు, ఇది ఆయన అంకితభావానికి నిదర్శనం." "ఈ కూటమి ప్రభుత్వం మన రైతులకు కనీసం గిట్టుబాటు ధరలను కూడా అందించలేకపోవడం నిజంగా విచారకరం. ఇది రాష్ట్రానికి వెన్నెముక అయిన వ్యవసాయ వర్గం పట్ల వారికి అవగాహన, శ్రద్ధ లేదని స్పష్టంగా చూపిస్తుంది," అని అన్నారు. వై.ఎస్.ఆర్.సి.పి. హయాంలో గ్రామంలోనే రైతు భరోసా కేంద్రాల (ఆర్.బి.కె.) ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించబడ్డాయని గుర్తు చేశారు. "సేద్యం సజావుగా సాగేందుకు ఏటా మూడు విడతలలో రైతు భరోసాతో తోడ్పడింది. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలను ఇంటి వద్దకే అందజేసింది" అని అన్నారు. అంతేకాకుండా, ఏ పంటకు ఏ తెగులు సోకినా, ఆర్.బి.కె. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందించేవారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలకు వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా అందించి ఆదుకుందని వెల్లడించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించింది కూడా జగనన్న ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేనిఫెస్టోలో రూ. 12,500/- చెప్పినప్పటికీ, జగనన్న ప్రభుత్వం రూ. 13,500/- అందించారని గుర్తు చేశారు. దళారుల ద్వారా రైతులు మోసపోకూడదనే ఉద్దేశ్యంతో జగనన్న విత్తనం నుంచి విక్రయం దాకా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థకు తావు లేకుండా చేసిందన్నారు. రైతులపై భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతను ప్రభుత్వమే తీసుకొని బీమా రక్షణ కల్పిస్తూ ఒక సీజన్ పరిహారం మరుసటి ఏడాది అదే సీజన్ రాకముందే ఉచిత పంటల బీమా రూపంలో అందించారన్నారు. "ఈ చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో కల్తీ ఎరువులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు". రైతులకు రుణమాఫీ చేస్తానని బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాలుగా గుండెకోత కోశారని ధ్వజమెత్తారు. "తనకు తాను విజనరీ అని చెప్పుకునే చంద్రబాబుకు అన్నం పెట్టే రైతులంటే ఎప్పుడూ చులకనే" అని ఆమె మండిపడ్డారు. "ఆచరణ లేని, సాధ్యం కాని హామీలతో అన్నదాతలను ఊహల పల్లకిలో ఊరేగించిన కూటమి ప్రభుత్వం కాడి పారేసి చేతులెత్తేసింది. బడ్జెట్లోనూ రైతుల నోట్లో మట్టి కొట్టింది" అని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే బేషరతుగా ప్రతీ రైతు కుటుంబానికి రూ. 20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని సూపర్ సిక్స్‌లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పంటలకు సరసమైన, న్యాయమైన ధరలు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్



**కోటబొమ్మాళి, జూలై 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో కోటబొమ్మాళి మండల బిజెపి అధ్యక్షులు మెట్ట తిరుమలరావు ఆయనను విజయవాడ లోని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# శక్తి యాప్‌పై అవగాహన



**ఆమదాలవలస, జూలై 1, మేజర్‌న్యూస్:** శక్తి యాప్ పై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలని శక్తి టీం ఎస్సై వాసుదేవరావు తెలిపారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. యాప్ పై పూర్తి అవగాహన కలిగి ఉంటే ఆపద సమయంలో రక్షణగా నిలుస్తుందన్నారు. అవసరానికి యాప్ లో నిర్దేశించిన ఫోన్ నెంబర్ కు సమాచారం అందించినట్లు అయితే కొద్ది నిమిషాలలో మీకు సహాయం అందించబడుతుందని చెప్పారు. ప్రత్యర్థులను ఏ విధంగా ఎదుర్కోవాలి అని డిజిటల్ డిస్ప్లే, ప్రత్యక్షంగా విద్యార్థులతో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పిఓ రవిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పెన్షన్లతో వృద్ధులకు భరోసా

## -జోరు వానలో ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ



**ఆమదాలవలస, జులై 1, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అవ్వ, తాతలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల వలన చేయూతను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం మూల సవలాపురం గ్రామంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేదీన పెద్ద కొడుకుగా పెన్షన్ దారులకు నగదు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొనడం ద్వారా గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు, అవ్వ తాతలను కలుసుకొనే అవకాశం కలిగిందని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైకాపాలనలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక లోటుతో అప్పుల ఊబిలో కూలి కుపోయిందని, దానిని సరి చేస్తూ పరిపాలన ముందుకు సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న పెద్ద సైకో పిల్ల సైకోలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు మళ్లీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, సర్పంచ్ తర్లాడ ఈశ్వరరావు, ఎంపీడీవో ఎం పావని, టిడిపి నాయకులు అంబల్ల రాంబాబు, నందివాడ గోవిందరావు, పల్లి సురేష్, తర్లాడ సురేంద్ర, ధవళ సింహాచలం, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కౌలు గుర్తింపు కార్డులకు దరఖాస్తులు



**ఆమదాలవలస, జూలై 1, మేజర్‌న్యూస్:** కౌలు గుర్తింపు కార్డుల కోసం అర్హత కలిగిన రైతులు తక్షణమే దరఖాస్తులు చేసుకోవాలని ఏవో మెట్ట మోహనరావు మంగళవారం తెలియజేశారు. ఆమదాలవలస మండలంలో గతంలో కౌలు గుర్తింపు కార్డులు కలిగిన రైతులు వెంటనే సంబంధిత విఆర్వో ద్వారా రెన్యువల్ చేసుకోవాలన్నారు. దీంతో పాటు కొత్తగా దరఖాస్తులు చేసుకునే రైతులు రెవిన్యూ శాఖ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. కౌలుకు తీసుకున్న రైతులు సంబంధిత భూ యజమానుల ద్వారా తగిన పత్రాలను వీఆర్వోలకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా అర్హత కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బొంది కాశీను సత్కరించిన టిడిపి నాయకులు



**పాయకరావుపేట, జూలై 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడుగా నియమితులైన బొంది కాశీ విశ్వనాథ్ ను టిడిపి నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు. టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పెదిరెడ్డి శ్రీను,కంకపాటి వెంకటేశ్వరరావు,గారా కృష్ణ ప్రసాద్,వేములపూడి అప్పారావు,దువ్వు శ్రీనివాస్,అనిసెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాధవ్ అధ్యక్షుడిగా నియామకంతో ఉత్తరాంధ్ర బిజెపిలో జోష్



**రావికమతం, జూలై 1, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా మాధవ్ నియామకం వలన ఉత్తరాంధ్రలో పార్టీ బలపడుతుందని మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గల రాజేశ్వరరావు లు అభిప్రాయం వ్యక్తం చేశారు. వీరు విజయవాడలో నిర్వహించిన మాధవ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని అభినందించారు. అనంతరం నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో బిజెపి కార్యకర్తలను పేరు పెట్టి పిలవగల సాన్నిహిత్యం మాధవ్ కు ఉందన్నారు. ఈ పరిచయాలతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రధానమంత్రి మోడీ పరిపాలన దక్షత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీని బలపరిచి కేంద్ర నాయకత్వానికి గిఫ్ట్ గా ఇచ్చేందుకు తామంతా పని చేస్తామన్నారు.

## అమ్మవారు పండగ మహోత్సవంలో పాల్గొన్న గండి రవికుమార్



**సబ్బవరం, జూలై 1, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం అసకపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ బంగారమ్మతల్లి అమ్మవారు పండగ మహోత్సవం శుభసందర్భంగా మంగళవారం పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ పాల్గొని అమ్మవారికి ధూప దీప నైవేద్యములు సమర్పించి దర్శించుకొని ఆ అమ్మవారు ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరూ పై ఉండాలని ఆ అమ్మవారుని కోరుకున్నారు ఆయనతో సబ్బవరం మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కాపుశెట్టి శేషుబాబు నీలవేణి , సర్పంచ్ లు ధిద్దం ప్రసాద్ , బలిరెడ్డి కనకరాజు , ఉప సర్పంచ్ లు సురేష్ , సిరపరపు వాసు , వైస్సార్సీపీ నాయకులు దువ్వి దుర్గాలు , దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఠా కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి



**రావికమతం, జూలై 1, మేజర్‌న్యూస్:** ముఠా కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె రావికమతంలో సమ్మెకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని తమ సంఘం గత కొంతకాలంగా వివిధ రకాలుగా నిరసనలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ముఠా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టికి తీసుకెళ్లామన్నారు. అధికారంలోకి రాగానే తగిన చర్యలు తీసుకుంటామని ఆనాడు ఆయన హామీ ఇచ్చారని తెలిపారు అయినప్పటికీ ఎంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తేవడంలో విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు . వయసు మీద పడి పనిచేయలేని కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశాలలో ప్రమాదం లో గాయపడ్డ వారిని ఆదుకోవాలని, 10 లక్షల ఉచిత బీమా అమలు చేయాలని తదితర డిమాండ్ లతో ఈనెల 9న నిర్వహించనున్న సమ్మెలో పాల్గొనాలని ఆమె కోరారు.

## క్లాప్ మిత్రాలు ఇంటింటికి వెళ్లి విధిగా చెత్తను సేకరించాలి



**రావికమతం, జూలై 1, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ పంచాయతీ క్లాప్ మిత్రాలు( పారిశుధ్య సిబ్బంది ) విధిగా ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి ఆదేశించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం చెత్తను ఇంటింటికి వెళ్లి సేకరించాల్సి ఉందన్నారు. దీనికోసం ప్రభుత్వం నిర్వహించిన ఐవిఆర్ఎస్ సర్వేలో మేడివాడలో 70 శాతం ప్రజలు క్లాప్ మిత్రులు ఇళ్లకు రాలేదని తెలియజేసరని వెల్లడించారు.. ఇకపై ఇటువంటి వ్యతిరేకత లేకుండా పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీకి చెందిన ఆరుగురు క్లాప్ మిత్రాలు మూడు జట్లుగా విడిపోయి ఇంటింటికి వెళ్లి సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్రపు లీల వెంకటరత్నం, ఎండిఓ వెంకన్న బాబు, డిప్యూటీ ఎండిఓ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం సింహాచలం



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్య క్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జూలై 1, మేజర్ న్యూస్:** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం గంభీరంలోనూ, పద్మనాభం మండలం పాండ్రంగిలోనూ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల 1 వ తేదీ నాడు ఇంటి వద్దకే కూటమి ప్రభుత్వం పెన్షన్ అందిస్తుండడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ.. రాష్ట్రంలో 65.31 లక్షల మందికి రూ. 4,408 కోట్ల పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. సంక్షేమానికి నాంది పలికిన ఎన్టీఆర్ బాటలోనే పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రం కూడా ఇంత మొత్తాన్ని పెన్షన్ గా అందించడం లేదని చెప్పారు. అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రేషన్ కార్డుల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను పాండ్రంగిలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మనాభం ఎం.పి.డి.ఓ. ఎం. విజయ్ కుమార్, పార్టీ నాయకులు తాట్రాజు అప్పారావు, ఈశ్వరరావు, అప్పల రాము, చందక అప్పలరాజు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురిమిన లీలావతి, రామరాజు, మొకర అప్పలనాయుడు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వర్షానికే చెరువులా మారుతున్న రెడ్డిపల్లి రోడ్డు



**పద్మనాభం, జూలై 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పాటు పూర్తి చేసుకున్నప్పటికీ రోడ్ల పరిస్థితి ఏమాత్రం మారలేదని పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు వాపోతున్నారు. సింహాచలం నుండి విజయనగరం కి వెళ్లే ప్రధాని రహదారి విస్తరణలో భాగంగా రోడ్డును అసంపూర్తిగా అభివృద్ధి పనులు చేసి వదిలివేయడం జరిగినది . ఈ ప్రధాన రహదారి గుండా సింహాచలం నుండి విజయనగరంకు , చిన్నాపురం నుండి పద్మనాభం మీదగా తగరపువలస నిత్యం వందల సంఖ్యలలో వాహనాలు రాకపోకలు జరుగుతూ ఉంటాయి ,కానీ అభివృద్ధి పనులు మధ్యలో ఆపేయడం వల్ల రోడ్డుమీద పెద్దపెద్ద గుంతలు లు ఏర్పడి ప్రధాన రహదారి కాస్త పెద్ద చెరువులా మారింది. వాహన చోదకులు రోడ్డు ఎక్కడుందో గుంత ఎక్కడుందో తెలియక గుంతల్లో పడి చాలా ప్రమాదాలు కూడా జరిగినాయి. .అధికారులు నిత్యం ఇదే రహదారి గుండా ప్రయాణిస్తున్న కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక గ్రామస్తులు వాహన సాధకులు అంటున్నారు. .అనారోగ్యంతో ఉన్న వారిని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలి అన్న, గర్భిణీ స్త్రీలను ప్రసవానికి పెద్ద ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలన్న ఈ ఒక్క ప్రధాన రహదారి మార్గం అవడం వల్ల ఈ రహదారి గుండా ప్రయాణించినప్పుడు అనారోగ్య బాధితులు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు . .వేకువజామున నాలుగు గంటల నుండి రైతన్నలు వారు పండించిన కూరగాయలను, ఇతర పంటలను ఆనందపురం ,తగరపువలస మార్కెట్లకు తీసుకెళ్లడానికి ఈ రహదారి గుండా ప్రయాణించినప్పుడు చాలా ఇబ్బందులకి గురి అవుతున్నారు. ఇదే రహదారి కుండా ప్రజా ప్రతినిధులు ప్రయాణిస్తున్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం స్థానిక గ్రామస్తులను వాహన శోధకులు విస్మయానికి గురవుతున్నారు .ఇదే రహదారి కి అనుకొని బ్యాంకుకు వెళ్లే వృద్ధులు , పాఠశాల కు వెళ్లే పిల్లల సైతం ఇబ్బందులు పడుతూ ఉన్నామని వాపోతున్నారు .ఎన్నో మార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఏదో ఒక కారణంతో దాటవేస్తూ వస్తున్నారు .ఏది ఏమైనాప్పటికీ రైతులు చిన్నపిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులు గర్భిణీ స్త్రీలు రహదారి సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణం చేసేటప్పుడు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు .ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఈ రోడ్డు బాగు చేస్తారని వారు విన్నవించుకుంటున్నారు.

## హమాలీలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**మెలియాపుట్టి, జులై 1, మేజర్‌న్యూస్:** హమాలీల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని కళాశీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కే.సూరయ్య అన్నారు.మెలియాపుట్టి మండలంలోని చాపర సిఐటియు కార్యాలయంలో జట్టు ముఠా కళాశీల కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో హమాలీలు అతి తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ ఎనిమిది గంటల పని దినం ఉంటే కార్మిక చట్టాలు ఏ ఒకటి అమలు చేయడం లేదని విమర్శించారు. ఐఎల్ఓ నిబంధనలు ప్రకారం 50 కేజీల బస్తా ఉపయోగించాలని కానీ జిల్లాలో ఎక్కడా ఉపయోగించడం లేదని అన్నారు.అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలన్నారు.బోనస్ అమలు చేయాలన్నారు. కార్మిక శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి కార్మిక చట్టాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ప్రమాద బీమా అమలు చేయాలన్నారు. నూతన మండల జట్టు కళాసి సంఘాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మజ్జి దూరవాసులు, ఉపాధ్యక్షులుగా దారపు దామోదర్, కార్యదర్శిగా కలమట నారాయణ, వెంకటరావు, సభ్యులుగా తలగాన నారాయణ, శంకర్రావు, నిరంజన్, వాకాడ చంద్రశేఖర్, కృష్ణారావు, మల్లేశ్వర రావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పోలాకి ప్రసాదరావు, ఉమామహేశ్వరరావు, హరీష్, రమేష్, బుడ్డయ్య, కేశవరావు, శ్యామ్, ఆనంద్, నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూలై 1, మేజర్‌న్యూస్:**ప్రతి పేదవానికి పింఛన్ సకాలంలో అందిస్తున్నామని అందుకునేటప్పుడు ఆ పేదవాడు ఆనందం హద్దులు లేవని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. కార్పొరేషన్ పరిధి దమ్మల వీధిలో జోరు వానలో కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కచ్చితంగా కూటమి ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదీని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అన్ని వర్గాల వారికి ఆసరాగా పింఛన్ల పంపిణీ ఓ జాతర్ల సాగుతుందని తెలిపారు. ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పింఛన్ల పథకం అందరికీ సంతోషం కలిగిస్తుందని వారి బ్రతుకుతెరువు కోసం ఎంతో ఉపయోగకరంగా మారిందని పింఛన్ అందగానే వారి ఆనందానికి హద్దులు లేవని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించి ఎవరికి అన్యాయం జరగకుండా అన్ని చర్యలు తీసుకొని సకాలంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణం నిర్వహిస్తున్నామని తెలిపారు మరియు దమ్మల వీధిలో గల రోడ్స్ డ్రైన్స్ పరిశీలించారు 2.40 లక్షల అంచనా విలువ గల సిమెంట్ రోడ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజినీర్ లు సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత



**శ్రీకాకుళం, జూలై 1, మేజర్‌న్యూస్:** జూలై నెలను డెంగ్యూ వ్యాధి నివారణ మాసంగా పాటించాలని, డెంగ్యూ వ్యాప్తి సీజనల్ కాబట్టి ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కె. అనిత పేర్కొన్నారు. జూలై 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు డెంగ్యూ నివారణ మాసోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఏడు రోడ్డు జంక్షన్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచడం, తాగునీటి నిల్వల వద్ద చెత్త తొలగించడం, దోమల వృద్ధి నిరోధక చర్యలు తీసుకోవడం ఒంటి అవగాహన కార్యక్రమాలు చేపడతారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఈ నెల అంతా కార్యక్రమాల నిర్వాహణకు జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైందని, ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ, మున్సిపల్, గ్రామీణ శాఖల సిబ్బంది సమిష్టిగా డెంగ్యూ వ్యాధిపై అన్నిచోట్ల అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారని అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటరావు, వెక్టర్ కంట్రోల్ స్పెషలిస్ట్ వెంకటేశ్వరరావు, ఏ ఎన్ ఎం లు, ఆషా వర్కర్లు, పబ్లిక్ హెల్త్ స్టాఫ్, ఎన్విబిడిసిపి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి, స్వస్థత కలిగించేందుకు వైద్యులు ఎంతో తపిస్తారని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం ను పురస్కరించుకొని, మంగళవారం చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఎంతో శ్రమిస్తా రన్నారు.ఈ క్రమంలో రోగులకు, వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్య మైనవని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంను కలిగి ఉంటారన్నారు. కాగా ప్రముఖ వైద్యుడు, డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జరుపుకునే రోజని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.ఆయన జనన, మరణ వార్షికోత్సవాన్ని మాత్రమే కాకుండా, దేశ వ్యాప్తంగా వైద్యుల అమూల్య మైన సేవలకు కూడా గుర్తింపు నిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏట జూలై 1న, భారతదేశం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపు కోవడం తెలిసిందేనన్నారు.అదే క్రమంలో రోగులకు ఇబ్బందికర సమయంలో కూడా అండగా నిలబడటం నుండి అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సమయాన్ని సైతం సునాయా సంగా త్యాగం చేయడం వరకు, వైద్యులు రోగుల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు వెన్నెముక అన్నారు. వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి అని కొని యాడారు.ఈ కార్య క్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణురాలు నీలవేణి, గైనకాలజిస్ట్ డాక్టర్ వాసవి, జనరల్ మెడిసిన్ వైద్యాధి కారి , డాక్టర్ సంతోష్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనూష సీనియర్ వైద్యాధికా రులు డాక్టర్ రుక్మిణి, డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రీలత, డాక్టర్ భారతి, డెంటల్ డాక్టర్ చంద్రశేఖర్ ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వైద్యాధికారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



**పోలాకి, జూలై 1, మేజర్‌న్యూస్:** ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ, బదిలీ తప్పనిసరని, వారు చేసిన సేవలే వారికి మంచి గుర్తింపునిస్తాయని కోడూరు మండల ప్రాదేశిక సభ్యులు పైల మల్లేశ్వర రావు, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు కరుకోల రమేష్ బాబు, చింతాడ ఉమామహేశ్వరరావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు లో విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన తెలుగు ఉపాధ్యాయులు గుంటముక్కల ప్రసాద రావు ఆత్మీయ అభినందన సభ ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అధ్యక్షతన జరిగింది. ఇదే సందర్భంగా పాఠశాల లో పనిచేసి బదిలీ మీద వెళ్లిన పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏ.వి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉప్పాడ వాసుదేవరావు,కె.లక్ష్మణ రావు,వి. త్రివిక్రమరావు, ఎమ్.నరసింగరావు, కె.నిర్మలా కుమారి, ఎమ్. రాధా కుమారి, వై.కల్యాణి, ఎన్. సురేష్ కుమార్, రికార్డు అసిస్టెంట్ పి.మన్మధరావు లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకు అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ నిచ్చారు. ప్రధానోపాధ్యాయులు జి.శాంతి మాట్లాడుతూ పాఠశాలలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఎపిటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలో విద్యా పరంగా అభివృద్ధి పథంలో కోడూరు ఉన్నత పాఠశాల నిలబడడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్ పర్సన్ చింతాడ గున్నమ్మ , గ్రామ పెద్దలు కరుకోల రమేష్ బాబు, పైల మల్లేశ్వర రావు, ఉమా మహేశ్వర రావు, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు, మూల వేణుగోపాల రావు, మోహిని, వెంకట రమణ, నారాయణ రావు,శ్రీహరి, శాంతి, బాడాన రాజు, హేమలత, జగన్నాయ కులు, రాజేశ్వర రావు, రఫీ, కళావతి, సూర్యకుమారి, ధర్మేంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదినోత్సవ వేడుకలు



**మెలియాపుట్టి, జులై 1, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మండల టిడిపి నాయకులు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మండల టిడిపి నాయకులు స్వామిని దర్శించుకుని ఎమ్మెల్యే ఎంజీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు.టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఏడాదిలో సుమారు 900 కోట్ల రూపాయలతో పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి చేశారన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి చేస్తున్నారన్నారు. 40 కోట్ల రూపాయలతో గిరిజన గ్రామాలకు రహదారు లు, మౌలిక వసతులు కల్పించారన్నారు. ఎమ్మెల్యే ఎంజిఆర్ మెలియాపుట్టి మండలం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మండల అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు, బైరసింగి దినకర్, సయ్యద్ సలార్,కదంబాల పైడిరాజు, బసవ భాస్కర రెడ్డి, బసవ పరమేశ్వర రెడ్డి, పి. శ్రీను, అడివయ్య,బైరసింగి లక్ష్మీనారాయణ, రవ్వల గణపతి రావు, తామాడ భాస్కరరావు, రేఖాన వాసు, మాడుగులు భాను జిరావ్, వసంత్, ఉర్లానా రుక్మాంగధరరావు,దుర్యోధన, ఎన్డీఏ నాయకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పి. వి. ఎన్ మాధవ్‌కి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**సబ్బవరం, జులై 1, మేజర్‌సూర్య:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పి.వి.ఎన్.మాధవ్ ని విజయవాడలో కలిసి సబ్బవరం మండలం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లి రామునాయుడు, కో. కన్వీనర్ రెడ్డి రామునాయుడు, జిల్లా సీనియర్ నాయకులు గొటివాడ సామ్రాట్ కుమార్, భూపతి అప్పారావు, ఆకాష్ కుమార్, ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు. సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ తండ్రి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అంచెలంచెలుగా ఎదగాలని అలాగే భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లి పార్టీలోని కార్యకర్తలుకి అండగా నిలబడి రాష్ట్రము లో భవిష్యత్ లో బీజేపీని స్వంతంగా అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

**- మాడుగుల ఎమ్మెల్యే బండారు**





**దేవరాపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నెలరోజుల పాటు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరికీ వివరించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని అతిథి గృహం వద్ద మంగళవారం మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కమిటీ, క్లస్టర్ ఇంచార్జ్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేశారు. జూలై 2వ తేదీ నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి గ్రామ కమిటీ, బూత్ కమిటీ, క్లస్టర్ ఇన్చార్జీలు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి ఏడాది కాలంలో సాధించిన విజయాలు, సంక్షేమం, అభివృద్ధి భవిష్యత్ కార్యాచరణ ప్రజలకు వివరించే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలోనూ గ్రామ శాఖ అధ్యక్షులకే పూర్తి బాధ్యత ఉంటుందని, అలాగే మండలంలో టిడిపి మండల అధ్యక్షులకే పూర్తి అధికారం ఉంటుందన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించి వాటిని మై టిడిపి యాప్ ద్వారా ఆన్లైన్ చేయాలన్నారు. గ్రామాల్లో సంక్షేమ పథకాలు అందలేదన్న విషయం ఏ ఒక్కరి నుంచి రాకూడదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే గ్రామ కమిటీలను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు వై. ఏసుదాసు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మండల మాజీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ ప్రధాని కార్యదర్శి శారఖాన సూర్యనారాయణ, కొమర బాబురావు,బండారు రామారావు, చల్లా నానాజీ, సోమిరెడ్డి గోవింద, ఆదిరెడ్డి వరలక్ష్మి, కోటిపల్లి నాయుడు, మొల్లి కృష్ణమూర్తి, గుల్లిపల్లి అర్జునరావు, బంధం అప్పలరాజు, పెంటకోట అప్పలనాయుడు, గర్రెడ్డి కొండలరావు, రెడ్డి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా జి. సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ




**అచ్చుతాపురం, జూలై 1, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలానికి నూతన తహసీల్దార్‌గా జి. సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారాలు అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉండే తహసీల్దార్‌గా పనిచేస్తానని ఆయన తెలిపారు. గతంలో పాయకరావుపేట తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సత్యనారాయణ, అక్కడ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. అదే నిబద్ధతతో అచ్చుతాపురంలో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ, “ప్రజలకు భయపడే కార్యాలయంగా కాకుండా, న్యాయం జరిగే స్థలంగా తహసీల్దార్ కార్యాలయం మారాలి. ప్రజలతో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సంబంధిత సమస్యలకు త్వరిత పరిష్కారాలు అందించేందుకు కృషి చేస్తాను,” అని చెప్పారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలను ఫైళ్లలో కాకుండా ఫీల్డులోనే చూసి పరిష్కరించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో మంచి పాలన అందించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ ఆకాంక్షించారు.

## రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అచ్చుతాపురం, జూలై 1, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఉప్పవరం..గ్రామంలోమంగళవారం.ఎమ్మెల్యే సుందరపువిజయకుమార్ పర్యటించారు. అచ్యుతాపురం మండలం ఉప్పువరం గ్రామంలో సచివాలయం వద్ద.. జరిగిన వ్యవసాయ యంత్ర పరికరాల బ్యాంకులకు 80% రాయితీ పై కిసాన్ డ్రోన్స్ పంపిణీ కార్యక్రమంలో .పాల్గొన్న .ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. మాట్లాడుతూ...రైతులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా పరికరాలు అందించడమే లక్ష్యమన్నారు. డ్రోన్ల సాయంతో ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులను సులభతరం చేసుకుంటున్నారని చెప్పారు. రైతుల సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు దేశానికి వెన్నెముకలాంటివారని అభిప్రాయపడ్డారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు. అధికారులు, రైతులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిర్లు పాల్గొన్నారు.




## టార్ఫాలిన్‌లను సద్వినియోగం చేసుకోండి

**ఎఫ్ పీ ఓ డైరెక్టర్ ఇంద్ర రాణి**



**చింతపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** భారతీయ చిరు ధాన్యాల పరిశోధనా సంస్థ (ఐ ఐ ఎం ఆర్) వారి సహకారం తో లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా అందజేసిన టార్ఫాలిన్ లను సద్వినియోగం చేసు కోవాలని ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల ఎఫ్ పి ఓ డైరెక్టర్ కూడా ఇంద్ర రాణి అన్నారు. ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్ద (ఐ ఐ ఎం ఆర్)వారి సహకారంతో అందచేసిన టార్ఫాలిన్ లను సొసైటీలో సభ్యులుగా ఉన్న ఎస్. సి రైతు సభ్యులకు బోర్డు సభ్యుల సమక్షంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు రైతు ఉత్పత్తి దారుల సంఘం లో సభ్యులుగా ఉన్నటువంటి ఎస్ సీ రైతులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లో చేరుట వలన నాబార్డ్, భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్ద వంటి సంస్దల ద్వారా అందించు పథకాలు వినియోగించుకోవచ్చుని సూచించారు.ఈ ఫుడ్ ప్రాసె సింగ్ కు సంబంధించి ఆసక్తి గల రైతులు సంఘంలో సభ్యులు గా చేరితే ప్రయోజ నాలు పొందవచ్చని ఆమె చెప్పారు. చిరుధాన్య విత్తనాలైన కొర్రలు, చోళ్ళు,సామలు, జొన్నలు కూడా అందుబాటులో వున్నా యని,కావలసిన రైతు ఉచితం పొందాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

## వార్డు అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టండి



**గాజువాక, జూలై 1, మేజర్‌న్యూస్:** గాజువాక జోన్ లోని 87 వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని వార్డు కార్పొరేటర్ బొండా జగన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. 87 వ వార్డు లో అభివృద్ధికి నోచుకోని 1.వడ్లపూడి బస్ స్టాప్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు నడకదారితో కూడిన ప్రధాన రోడ్డు. 2.వడ్లపూడి జంక్షన్ నుండి కూర్మన్నపాలెం జంక్షన్ వరకు ఉన్న మెయిన్ డ్రైన్ 3. గవర వీధి జంక్షన్ నుంచి పాత కూర్మన్నపాలెం జంక్షన్ వరకు నడకదారితో కలిగిన బీటీ రోడ్డు 4 గాంధీ బొమ్మ జంక్షన్ నుండి బర్రెల గ్రౌండ్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బీటీ రోడ్డు,5 గాంధీ బొమ్మ జంక్షన్ నుండి కాళింగ వీధి చివరి వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బిటీ రోడ్డు 6 వడ్లపూడి పెట్రోల్ బంక్ పక్కనుండి లక్ష్మీపురం మీదగా పాత కూర్మన్నపాలెం ముస్తఫా జంక్షన్ వరకు మెయిన్ రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తేదీ 16.2.2024 న అభివృద్ధిపై మాజీ కమిషనర్ సంపత్ కుమార్ కి లెటర్ రూపేనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ గుర్తు చేశారు. ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి చెందకుపోవడం వలన మరల నూతన కమిషనర్ కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. స్పందించిన కమిషనర్ వడ్లపూడి బస్ స్టాప్ నుండి గాంధీబొమ్మ జంక్షన్ వరకు త్వరలోనే నడక మార్గంతో కూడిన రోడ్డు నిర్మాణము త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయురాలు నాగమణికి ఆత్మీయ సన్మానం



**గాజువాక, జూలై 1, మేజర్‌న్యూస్:** సుమారు 42ఏళ్ళు అంకిత భావంతో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోదిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేసిన బెహరా వెంకట నాగమణి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆత్మీయుల నడుమ సంబరంగా జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు, సహోద్యోగులు, ఆత్మీయుల నడుమ ఆత్మీయ సన్మానం బీసీ రోడ్ లోని కళ్యాణమండపం లో నిర్వహించారు. సన్మాన కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అలాగే మరో ముఖ్యఅతిధి ఎం ఈ ఓ విశ్వనాధం పాల్గొని ఉపాధ్యా యురాలు నాగమణి ని ఘనంగా సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డు నరసింహపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో ఎంతో పవిత్ర మైన ఉద్యోగం ఉపాధ్యాయులదే అన్నారు. సుమారు 42 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది సమాజంలో మంచి గుర్తింపు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలు చేరుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన ఘనత నాగమణికే దక్కిందన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పనిచేసే వారు ఎవరైనా పదవి విరమణ చేయక తప్పదని అది ఒక భాగమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బెహరా వెంకట నాగమణి అందించిన సేవలు నేటితరం ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. శ్రీ స్వామి వివేకానంద మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ కొయిలాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన సోదరి బెహరా వెంకట నాగమణి కొన్ని వందల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడంలో ఆమె ఎంతోమందికి ఆదర్శమన్నారు. కుటుంబ సభ్యులు కూతురు తబిత, అల్లుడు యస్వంత్ లు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో కుటుంబ సభ్యులందరితో కలిసి ఆమె శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆ భగవంతుడు ని వేడు కుంటున్నామన్నారు.

## బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్‌తో ప్రత్యేక నిఘా



**శ్రీకాకుళం, జూలై 1, మేజర్‌న్యూస్:** రెండవ పట్టణ, గ్రామీణ పోలీసు స్టేషన్ లా పరిధిలో నది పరివాహక ప్రాంతాలు, పట్టణ, గ్రామీణ చివర నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా తో,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది.జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిధిలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు అద్దుకట్టు వేసేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ పాడుపడిపోయిన బంగ్లాలు, ఇల్లు ,నివాస గృహాలు, తోటలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిరించి, బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేసులు నమోదు చేయడం జరిగింది.

## వైద్యుల దినోత్సవ వేడుకల్లో డీఎస్పీ వివేకానంద



**శ్రీకాకుళం, జూలై 1, మేజర్‌న్యూస్:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఘనంగా నిర్వహించిన వేడుకల్లో శ్రీకాకుళం డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సీహెచ్ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే ఈ దినోత్సవం సందర్భంగా వైద్య రంగానికి ఆయన చేసిన విశేష కృషిని, వైద్యులు సమాజానికి అందిస్తున్న నిస్వార్ధ సేవలను డీఎస్పీ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి.. అంటే వైద్యులు దేవుళ్ళతో సమానమని, ఇది జగమెరుగని అక్షర సత్యమన్నారు. సమాజంలో వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యునిపాత్ర చాలా గొప్పదని ఆయన అన్నారు. అందరికీ ఆరోగ్యం ముఖ్యమని, అనారోగ్యపాలైన వారిని పరిపూర్ణ ఆరోగ్యంగా మార్చడం ఒక్క వైద్యులకే సాధ్యమన్నారు. ఎంతటి వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రాణాలు కాపాడతారని, మరణానికి చేరువైన వారిని తిరిగి పునర్జీవం పోస్తారన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. వైద్యుల నిస్వార్ధ సేవకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ అందిస్తున్న వైద్య సేవలను ఆయన ప్రశంసించారు. ప్రముఖ గైనిక్ వైద్య నిపుణులు,జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివని, తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఎంతో మంది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వైద్యుల దినోత్సవం రోజునే కాకుండా, ప్రతీ రోజు వారిని గుర్తించాలని, వారి సేవలు అమూల్యమని కొనియాడారు. వైద్యాన్ని వృత్తిగా కాకుండా.. దానినో బాధ్యతగా తీసుకుంటూ.. ప్రజలకు సేవలు అందిస్తోన్న వైద్యులను గుర్తిస్తూ.. వారికి థ్యాంక్యూ చెప్పేందుకు ఈ స్పెషల్ డే నిర్వహిస్తున్నారు. ఇండియాలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని 1991 నుంచి నిర్వహిస్తున్నారన్నారు. ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా.. జూలై 1వ తేదీన ఈ డాక్టర్స్ డే నిర్వహిస్తున్నట్టు వివరించారు. వైద్య, ప్రజా సేవ రంగంలో ఆయన చేసిన కృషికి గౌరవిస్తూ.. వైద్యుల దినోత్సవం చేయడమే కాకుండా.. భారతరత్న కూడా ఇచ్చి భారతప్రభుత్వం గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ వైద్యులు, సెంటర్ హెడ్ డా.సాగరిక, ఇతర సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

## పారిశుధ్య కార్మికుల ఆకలి కేకలు..

- మూడు నెలలుగా జీతాలు లేవు..
- విధులు ఒక గైర్హాజరైన కార్మికులు..
- పేటలో పారిశుధ్య సమస్య..
- జీతాలు చెల్లిస్తాం





**నరసన్నపేట, జూలై 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు గత మూడు నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో మంగళవారం నుండి ఆకలి మంటతో విధులకు హాజరు కాలేమని గ్రామపంచాయతీ అధికారులకు తేల్చి చెప్పారు. గత కొన్ని నెలల నుండి జీతాల కోసం అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా మా సమస్యను పట్టించుకోలేదని పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణ కష్టతరమవుతున్న తమను వేధింపులకు గురి చేయడం భావ్యం కాదంటున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులమైన తమను అనేక రకాల పనులకు వినియోగిస్తూ ఒత్తిడి కలిగిస్తున్నారని, 60 మంది ఉద్యోగులు విధులు నిర్వహించవలసిన పనులను కేవలం 40 మంది తో నిర్వహిస్తున్నారని, పని ఒత్తిడి వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు శ్రమిస్తున్న మాపై అధికారులు, ప్రజా ప్రతినిధులు కక్ష కట్టడం భావ్యమా వీరు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తమ సమస్యను సానుకూలంగా స్పందించి జీతాలు వచ్చేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి,చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ నెట్టుకొస్తున్న పారిశుధ్య కార్మికులపై అధికారుల నిర్లక్ష్యం తగదని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం విడనాడాలని సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్మికుల కొనసాగింపు జీతాల సమస్యను డిపిఓ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను సంప్రదించగా శుక్రవారం నాడు అనుమతులు ఇచ్చినట్లు తెలియజేశారు.. సర్పంచ్ వివరణ : గ్రామ పంచాయతీలో ఏర్పడిన పారిశుధ్య ఉద్యోగుల జీతాల సమస్యపై మేజర్ పంచాయతీ సర్పంచ్ శంకర్ ను సంప్రదించగా కార్మికుల వేతనాలు చెల్లింపుకు డిపిఓ ఆఫీస్ నుండి అనుమతులు వచ్చాయని, బుధవారం నాటికి సమస్య పరిష్కరిస్తామని, జీతాలు చెల్లిస్తామన్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

## వ్యవసాయశాఖ ఎడిఏగా రామారావు



**పలాస, జూలై 1, మేజర్‌న్యూస్:** పలాస వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు (ఎడిఎ)గా మండేల.రామారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన అనకాపల్లిలో ఎడిఎగా పనిచేస్తూ బదిలీపై పలాస రాగా గతంలో పలాసలో పనిచేసిన మధు నరసన్నపేట ఎడిఎగా బదిలీపై వెళ్లిపోయారు.ఈ సందర్భంగా పలాస ఎడిఎ రామారావు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అన్ని రకాల సేవలు అందిస్తానని,రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమను సంప్రదిస్తే తక్షణమే వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**అరకులోయ, జూలై 1, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎస్.దొన్నుదొర ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంగళవారం పంపిణీ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి వృద్ధులు, వికలాంగులు,వితంతువులకు ప్రతినెల 1వ తేదీన పింఛన్లు అందజేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.ఈనెల ఒకటవ తేదీన ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పెదలబుడు,చినలబుడు గ్రామపంచాయతీలలోని వితంతువులు,వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీల ద్వారానే పార్టీ మరింత బలోపేతం కావాలి




**చింతపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెదేపా మండల అధ్యక్షుడు కే పూర్ణచంద్రరావు అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు, యువ నాయకులు లోకేష్ బాబు సూచనల మేరకు, ప్రతి మండలంలో పరిశీలకులను నియ మించి,మండలంలో ఉన్న పంచాయి తీ లలో గ్రామకమిటి ఎన్నిక నిర్వ హించడం జరుగు తుంది,ఈ సందర్భంగా చింతపల్లి మండలానికి పరిశీలకునిగా అరకు నియోజక వర్గం, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ దాసుబాబు నియమితులయ్యారు. మండలం లోని గొందిపాకలు, కొమ్మంగి, చింతపల్లి, చౌడుపల్లి పంచాయితీ లలో తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు, సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణ రావు ల ఆధ్వర్యంలో గ్రామ కమిటి ఎన్నిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి మండల పరిశీలకుడు దాసుబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగు తుందని, గ్రామ కమిటీ లు చురుగ్గా పనిచేసే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించు కునేందుకు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలొ ఆ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రాము, భీమన్నా, అబ్బాయి నాయుడు, కేశవ గ్రామ కమిటి అధ్యక్షులు రీమల ఆనందరావు, బోనంగి చిన్నిపడాల్, కొర్ర మధు, వంతల లక్ష్మణరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తినే దైవంగా భావించిన సూపర్వైజర్ నిర్మల కుమారి



**చింతపల్లి, జూలై 1, మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ కోరాబు నిర్మల కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆ శాఖ అధి కారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి సమీపంలోని చౌడుపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి మాజీ శాసన సభ్యుడు కోరా బు వెంకట రత్నం కుమార్తె.. కోరాబు నిర్మల కుమారి అంగన్వాడి కార్యకర్తగా ఉద్యోగాన్ని ప్రారంభించిన ఆమె అంచేలంచలుగా గ్రేడ్ వన్ సూపర్వైజర్ స్థాయికి చేరారు. పదేళ్ల అంగన్వాడి కార్యకర్త గా పనిచేసి, 1997లో గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన ఆమె సూపర్వైజర్ గా 28 ఏళ్ల పాటు వివిధ ప్రాంతాల లో సేవలు అందించారు. ముందుగా రావికమతం, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ, వడ్డాది మాడు గుల,నర్సీపట్నం, విశాఖ పట్నం, అనకాపల్లి తదితర చోట్ల సూపర్వైజర్ గా విధులు నిర్వర్తించిన ఆమె జూన్ 30వ తారీఖున ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దుస్సాలువాతో ఆమెను ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమం లో ఆ శాఖ అధికారులు, ఉద్యోగుల తో పాటు ఉద్యోగ విరమణ పొందుతున్న నిర్మల కుమారి కుటుంబ సభ్యులు, అభి మానులు, శ్రేయోభి లాషులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ ఎన్నికపై హర్షం



**డుంబ్రిగుడ, జూలై 1, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్ కి సాగర పంచాయతీ ఎంపీటీసీ, అల్లూరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు వంతల దేవదాస్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పటి నుండి ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా, బిజెపి యువ మోర్చా రాష్ట్ర నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి అని చెప్పారు. భారతీయ జనతా పార్టీ నుండి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రజలకు అనేక సేవలు అందించారని చెప్పారు. అదే సమయంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు. అయినా కార్యకర్తలకు కలుపుకొని వెళ్లి వ్యక్తిగా స్నేహసిలిగా గుర్తింపు ఉందని చెప్పారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలమైన పార్టీగా అవతరిస్తుందని, ప్రస్తుతం కూటమిలో ఉన్న పార్టీలతో కలిసి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తారని చెప్పారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

### మంత్రి అచ్చెన్నాయుడు



**సంతబొమ్మాళి, జులై 1, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలో ఉమిలాడ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం మంత్రి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 2023 నుంచి వితంతు పింఛన్లు నిలిపి వేశారని ఆరోపించారు. దీనికి 'స్పౌజ్ కేటగిరీ'గా నామకరణం చేశామని వచ్చే నెల నుంచి వితంతు పింఛన్లు అందజేస్తామని వెల్లడించారు. చదువుకునే ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి తల్లుల ఖాతాల్లో నగదు వేయడం జరిగిందని అన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం వలన పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని కొనియాడారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. మరో ముఖ్య మైన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అగస్టు 15 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి రూ. 2,400 కోట్లు ఆర్థిక భారమైనా కూడా ఉచిత బస్సు పథకం అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల వద్దకు పరామర్శలకు వెళ్లడం, బెట్టింగ్ బ్యాచ్ వ్యక్తుల విగ్రహాలను ఆవిష్కరించడం తప్పా ఇంకేం పని లేదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న జగన్ భూతాన్ని వెయ్యి అడుగుల లోతు గొయ్యి తవ్వి అందులో కప్పి బయటకు రాకుండా చేస్తామని విరుచుకు పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో ఒక్క సీసీ రహదారి కూడా శంకుస్థాపన చేపట్టలేదని, నేడు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పరామర్శల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, సొంత కార్యకర్తను కారు కిందపడి చనిపోతే పరామర్శ చేయకుండా గంజాయి బ్యాచ్ వద్దకు, అవినీతి చేసి జైళ్ళకు వెళ్లిన పలువురుని పరామర్శించడం రాజకీయ నాయకుడు లక్షణమా అని ప్రశ్నించారు. అంతకుముందు ఉమిలాడ గ్రామం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, పీఎసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్త, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు

**నరసన్నపేట, జూలై 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్దపేట వీధిలో 27వ తేదీ నుండి నిర్వహిస్తున్న జగన్నాథ స్వామి రథోత్సవాల సందర్భంగా మంగళవారం నరసింహ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద పేట వీధి జంక్షన్లో పెద్ద ఎత్తు నిర్వహిస్తున్న యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## మెళుకువలుతో అధిక దిగుబడులు




**పలాస, జూలై 1, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ లో వ్యవసాయ అధికారుల సూచనలు, మెళుకువలు రైతులు పాటిస్తే వరి సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చని పలాస వ్యవసాయశాఖ ఎడిఎ మండేల రామారావు అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాటి పరిధిలోని మొగిలిపాడు,పలాస మండలంలోని ఖైజోల గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ముందుగా వ్యవసాయ పంట భూములను రైతులతో వ్యవసాయశాఖ బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ యధలు వేయడం ద్వారా ఖర్చు తక్కువ అవ్వడమే కాకుండా దిగుబడి బాగా వస్తుందన్నారు.నేటి పరిస్థితిల్లో కూలీలు దొరకడం కష్టతరంగా మారిందిని,యధకు వ్యవసాయ కార్మికులను తక్కువ సంఖ్యలో వినియోగించుకొని ఎక్కువ లాభం పొందే అవకాశం ఉందన్నారు.రైతులు సాగులో మెళుకువలు తెలుసుకొని ఎక్కువ దిగుబడి సాదించే విదంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఓ పోలారావు,చింతాడ శారధ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ జవాన్ కుటుంబానికి మంత్రి లోకేష్ భరోసా



**కోటబొమ్మాళి, జూలై 1, మేజర్‌న్యూస్:** మండలం చిన్నసాన గ్రామానికి చెందిన రొక్కం కరుణాకర్, రొక్కం వరప్రసాద్ లు మా సొంత భూమిని స్థానిక వైకాపా నాయకుల అండతో దౌర్జన్యంగా స్వాదీనం చేసుకొని సాగుచేస్తున్నారని, దీనిపై ప్రశ్నించిన మా తల్లిదండ్రులను బెదిరించి భయబ్రాంతులకు గురి



చేశారని, నేను విధినిర్వహణలో భాగంగా జమ్ముకాశ్మీర్లో ఉంటున్నానని, నా కుటుంబానికి అండగా ఉండి, మా భూములను మాకు ఇప్పించాలని ఆదే గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ రొక్కం అశోక్ కుమార్ సామాజిక మాద్యం ఎక్రే లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాఖామంత్రి నారా లోకేష్లకు పోస్టు చేసి విన్నవించుకున్నాడు. దీనికి మంత్రి లోకేష్ వెంటనే స్పందించి దేశం కోసం మీరు చేసిన సేవకు, త్యాగానికి సెల్యూట్లు, మీ తల్లిదండ్రులకు రక్షణ కల్పించి, మీ భూములకు అండగా ఉంటామని, అధికారులకు మీ గ్రామానికి పంపించి మీ కుటుంబానికి న్యాయం చేస్తానని మంత్రి లోకేష్ బదులించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు మేరకు సోమవారం రాత్రి చిన్నసాన గ్రామానికి వెళ్ళి జవాన్ తల్లిదండ్రులతో మాట్లాడి వారి పిర్యాదులు రికార్డును చేశామని, వాటిని మా పై అధికారులు అందజేస్తామని స్థానిక తహసీల్దార్ తెలిపారు. అలాగే స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్ళి జవాన్ తల్లిదండ్రులతో మాట్లాడి, సంబందిత పొలాన్ని గ్రామస్థులతో కలిసి పరిశీలించారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని పరిశీలించిన పశుసంవర్ధక ఉప సంచాలకులు



**కోటబొమ్మాళి, జూలై 1, మేజర్‌న్యూస్:** గురువారం మండలంలోగల పాకివలస, యరకయ్యపేట గ్రామాల్లో జరుగుతున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని టెక్కలి పశుసంవర్ధక ఉప సంచాలకులు చంద్రక నరసింహులు పరిశీలించి కాపర్లుకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో గల గొర్రెలు, మేకల కాపర్లు నట్టల నివారణ మందులను తప్పని సరిగా వేయించుకోవాలని ఆయన అన్నారు. అంతకు ముందు మండలం కురుడు పశువైద్య కేంద్రాన్ని స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు మంద లోకనాధంలో కలిసి సందర్శించి పలు రికార్డు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టెక్కలి డివిజన్‌లో మొత్తం 5,27,692 సన్నజీవాలు లక్ష్యంకాగా ఇప్పటివరకు సుమారు 93,823 జీవాలకు పూర్తి చేయటం జరిగింది.. కోటబొమ్మాళి మండలంలో మొత్తం 109643 సన్నజీవాలు లక్ష్యం కాగా.. ఇప్పటివరకు సుమారు 22224 జీవాలకు పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ఎల్. కిరణ్‌కుమార్ తదిరతులు ఉన్నారు.

## ఆంజనేయుడికి 10,116 గారెలతో అభిషేకం



**పలాస, జూలై 1, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి కాశీబుగ్గ పాత జాతీయ రహదారి బంకేశ్వరి ఆలయం వద్ద బంకేశ్వరి ఆలయ పూజారి శ్రీ రామానందస్వామి ప్రత్యేకంగా తయారు చేయించి పెట్టిన ఆంజనేయుడు విగ్రహానికి వివిద కార్మిక సంఘాల అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం 10,116 గారెలుతో ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి గౌతు శివాజి హాజరై ఆంజనేయుడు కు గారెలతో అభిషేకం చేసారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల అధ్యక్షులు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు లోక కళ్యాణం కోసం మున్సిపాలిటీ ప్రజలు అందరూ సుఖశాంతులతో జీవించాలనే ఉద్దేశ్యంతో అంజేయుడుకు 10,116 గారెలతో అభిషేకం చేయడం జరిగిందని అన్నారు. అభిషేకానికి వివిద సంఘాల కార్మికులు,వ్యాపారులు, పట్టణ ప్రముఖులు,మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్,మధర్ థెరిసా స్కూల్ కరస్టాండెంట్ వజ్జ గంగా భవాని,మాజీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ దువ్వాడ జయశ్రీ,టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బద్ద నాగరాజు,సప్ప నవీన్, లొడగల కామేశ్వరరావు,శ్రీ రామానందస్వామి,కొత్త కోట సత్యం, కొంచాడ హరి,యదల దుర్గారావు,డొక్కరి రాజారావు, ఖగేష్ రావు,పిన్నింటి కాళి, కార్మికులు,వ్యాపారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టి. నగరపాలెం, తాళ్లవలసలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**భీమునిపట్నం, జూలై 01, మేజర్‌న్యూస్:** భీమిలి మండలంలో టి. నగరపాలెం, తాళ్ళవలస గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యసాయ అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆవశ్యకత గురించి వివరించారు. అదే విదంగా మట్టి నమూనాలు ఏ విదంగా సేకరించాలి, మట్టి నమూనాల ఫలితాలు అనుగుణం గా ఎరువులు వాడాలని సూచించారు . ఈ సీజన్ గాను వ్యవసాయ శాఖ నుండి రాయితీ లో పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం రాయితీలో, మరియు వేరుశెనగ, వరి విత్తనాలు కేజీ కి 5 రూ. రాయితీ పై రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. వేసవి దుక్కులు అనంతరం పచ్చిరొట్ట విత్తనాలు వెయ్యడం ద్వారా మొక్కకి పోషకాలు అంది అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు పీఎం కిసాన్ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే రైతు సేవ కేంద్రం లో సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు, చేసుకొన ని యెడల అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ వ్యవసాయ ఆర్థికసహాయం ప్రభుత్వం ద్వారా అందదు అని తెలిపితిరి. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని బి. శివకోమలి,ఏవో సురేష్, సర్పంచ్ పి. చంద్రశేఖర్,నాయకులు రామలక్ష్మణులు,వీడియో రాము,రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎన్. కృపమని మరియు రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్స్ పంపిణీ చేసిన కెల్లా సత్యనారాయణ



**ఆరిలోవ, జూలై 1, మేజర్ న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు సచివాలయం-6 పరిధి పాండురంగాపురంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కుటమి నాయకులు బాలరాజు, ఒడిసెల శ్రీను, గురుమూర్తి శ్రీనివాసరావు, అప్పారావు, మనీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ

### - అమ్మవారిని దర్శించుకున్న టిడిపి నేతలు



**ఆరిలోవ, జూలై 1, మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధి దీదయాళపురం గ్రామంలో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు గౌతమీ గ్రామసేవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వార్డు టీడీపి అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు , మహిళా విభాగం అధ్యక్షురాలు మజ్జి రమణి, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ అధ్యక్షులు యల్లమిల్లి సురేష్, కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా , కోశాధికారి గనిరెడ్డి అనిల్, గౌరవ అధ్యక్షులు విక్టర్ , షేక్ షరీఫ్ , ఉపాధ్యక్షులు శ్రీరాం కుమార్, శ్రీను, నాగు, సత్తార్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ఘనంగా అవంతి ఫార్మసీ కళాశాలలో నేషనల్ డాక్టర్స్ డే ఉత్సవం




**భీమునిపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (ఏ ఐ పి ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఉత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. వై.డి. కళ్యాణి (సివిల్ అసిస్టెంట్ సర్జన్) ముఖ్య అతిథిగా హాజరై, తన ప్రసంగంలో వైద్యులు సమాజానికి అందిస్తున్న అమూల్యమైన సేవలను వివరించారు. డాక్టర్ల సేవలను గుర్తించి, గౌరవించాల్సిన అవసరాన్ని ఆమె ప్రస్తావించారు. అలాగే డాక్టర్లు మరియు ఫార్మాసిస్టులు కలిసి సమిష్టిగా సమాజానికి ఉత్తమమైన ఆరోగ్య సేవలు అందిస్తున్నారనీ, రెండు వృత్తులు పరస్పరం సహకరిస్తూ సమగ్ర ఆరోగ్య సంరక్షణలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైతం చురుకుగా పాల్గొని, డా. రవిచంద్ర తో చర్చా కార్యక్రమం (ప్రశ్నోత్తర పరంపర)లో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ప్రమాదాలకు అంచున ఎన్టీఆర్ కోలని రహదారి.



**మధురవాడ, జూలై 1, మేజర్‌న్యూస్:** పీఎం పాలెం జీవీఎంసీ పరిధిలో ఆరో వార్డు ఎన్టీఆర్ కాలనీ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిపోతుంది. జీవీఎంసీ అధికారులు శివారు ప్రాంతాల అభివృద్ధిపై శ్రద్ధ చూపకపోవడంతో ఈ రహదారులన్నీ గోతులమయంతో నిత్యం ప్రమాదాలకు కేంద్రాలుగా మారాయి. మధురవాడ బ్రిడ్జి నుండి బక్కన్నపాలెం, రేపల్లె పాలెం, నవోదయ వెళ్లే రహదారి తీవ్రగోతులతో ఉండడంతో ద్విచక్ర వాహనదారులు రహదారులపై ప్రయాణించే ప్రజలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టడంలో శ్రద్ధ చూపడం లేదని, స్థానిక వార్డు కార్పొరేటర్ కూడా పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు శివారు ప్రాంతాల్లో రహదారులు నిర్మాణాలు, కాలువలు వీధి దీపాలు నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, వేళల్లో ఇంటి పనులు చెల్లిస్తున్న నగర ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో జీవీఎంసీ అధికారులు ఇకనైనా శ్రద్ధ చూపాలని వారంతా వేడుకుంటున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ ప్రాంతం చెరువులు తలపిస్తున్నాయి. ఈ రహదారు గుండా వెళ్లే అనేకమంది నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణం చేపడతామని హామీ ఇచనప్పటికీ మధురవాడ ప్రాంతంలో అనేక శివారు కాలనీలో రోడ్ల నిర్మాణం జరగకపోవడంతో పెద్దపెద్ద గోతులు ఉండడంతో వర్షాలు కురవడంతో మరింత పెద్ద ఎత్తున ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా జో న్ 2 అధికారులు స్పందించి ఈ రహదారులకు మోక్షం కలిగిస్తారని స్థానికులు కోరుతున్నారు.

## రియా ఫౌండేషన్ జర్నలిస్ట్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెట్ విజేతగా గాజువాక టీం

### ద్వితీయ స్థానంలో నిలిచిన వెబ్ వారియర్స్

### విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, జూలై 1, మేజర్‌న్యూస్:** రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో నిర్వహించడం ఒక్కరోజు జర్నలిస్టుల ఆహ్వాన క్రికెట్ పోటీల్లో గాజువాక క్రికెట్ టీం విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో వెబ్ వారియర్స్ గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మంగళవారం స్థానిక మరిడిమాంబ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులకు రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు ఒక ఆటవిడుపుగా ఉపయోగపడతాయని అవి వారి ఆరోగ్యానికి దోహదపడతాయని అన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పైల జగన్నాథరావు, మాస వరపు అప్పలనాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను కాసులు, వర్రీ పరదేశి నాయుడు, కరణం నర్సింగరావు, పెద్ద చెరువు ఆయుకట్టు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసురావు, తానం సర్పంచ్ కన్నూరుదేవీ రమణ, రియా ఫౌండేషన్ చైర్మన్ డా "ఎండి రాజు, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ లోకేష్, సభ్యులు శ్రీను, శివాజీ, ప్రేమ్, రాధాకృష్ణ, ఈశ్వరరావు, కన్నబాబు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉమ్మడి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.ఎన్.మాధవ్‌కి అభినందనలు తెలియజేసిన ఎం.పీ రమేష్

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 1, మేజర్‌న్యూస్:** బి.జె.పి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పి.వి.ఎన్. మాదవ్ కి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం విజయవాడ కేంద్రంగా సంఘటన్ పర్వ్ కార్యక్రమంలో సీ.ఎం రమేష్ మాట్లాడుతూ మాధవ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సహకరించిన పెద్దలం



దరికీ పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఏకపక్షంగా భారతీయ జనతా పార్టీ సంపూర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తకు సముచిత స్థానం దక్కేలా మాధవ్ గారు చర్యలు తీసుకోవాలని గ్రామస్థాయి నుండి పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు.పివిఎన్ మాధవ్ నాయకత్వంలో ప్రతి కార్యకర్త ప్రత్యేకంగా గౌరవం లభిస్తుందని మాధవ్ నియామకంతో రాష్ట్ర బీజేపీలో నూతన ఉత్సాహం నెలకొంది అని తెలియజేసారు.జాతీయవాద దృక్పథం కలిగిన మాదవ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్తారని ఆకాంక్షించారు.

## వాల్తేర్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శికి ఎం ఈ ఎస్ బిల్డర్స్ అసోసియేషన్ అభినందనలు



**విశాఖపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** నగరంలోని వాల్తేర్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సి. బాల సతీష్ ను ఎం ఈ ఎస్ బిల్డర్స్ అసోసియేషన్ విశాఖ బ్రాంచ్ చైర్మన్ జీవి రెడ్డి మరియు అసోసియేషన్ కమిటీ బాల సతీష్ కు అభినందనలు తెలిపారు. ఎం ఈ ఎస్ బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా బాల సతీష్ వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసోసియేషన్ చైర్మన్ జీవీ రెడ్డి తో పాటు కార్యదర్శి బి.వి.ఎస్ సుబ్బరాజు, ఉపాధ్యక్షులుఎన్ రాజశేఖర్, డి సూరిబాబు, ఎంవి రమణ, పి నారాయణ రావు, జాయింట్ సెక్రెటరీలు అనంతరాజు, జి శంకర్ రెడ్డి, బి వేణుగోపాలరావు, కోశాధికారి డి ఈవి రామ ప్రసాద్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు యు వి రామకృష్ణరాజు, సిహెచ్ సుదర్శన్, సిహెచ్ మంగపతి రావు, బి రమేష్ రెడ్డి, ఎస్ అప్పారావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఏం. పాణికరరావు, ఎంపీ శ్రీనివాసరావు, బి ఎన్ రాజారెడ్డి తదితరులు బాల సతీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## నరసింహ అవతారంలో జగన్నాథ స్వామి



**విశాఖపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** జగన్నాథ రథయాత్ర మహోత్సవాల్లో భాగంగా టర్నర్ చౌల్ట్రీ లో జగన్నాథ స్వామి వారు నరసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. నగర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం



**సబ్బవరం, జూలై 1, మేజర్‌సూర్య:** మండలంలోని చరకాం పంచాయతి పరిధిలో గుర్తుతెలియని మహిళా మృతదేహం కనిపించిందని కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 60 నుండి 70 సంవత్సరాల మధ్యగా ఉంటుందన్నారు. ఆమె మృతదేహం యొక్క వివరాలు చామనచాయ్ రంగు, పొడవు సుమారు 156 సెంటీమీటర్లు ఉంటుందని తెలిపారు. మహిళా మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరిచామని తెలిపారు. మహిళా మృతదేహం ఎవరిదో తెలిసినవారు, లేదా సంబంధిత సమాచారం ఉన్నవారు కశింకోట పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళ మృతదేహం ఆచూకీ తెలిసినవారు. కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ-9440796088, కశింకోట పోలీస్ స్టేషన్ రైటర్ 9493992223 ఫోన్ నెంబర్లకు సంపాదించాలని కోరారు.

## ఘనంగా నిర్వాహించిన జి ఎస్ టి దినోత్సవం

**సబ్బవరం, జూలై 1, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తేదీ 1 -7- 2025న జి.ఎస్.టి దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా. బి. సీత లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ప్రబంధ ప్రదర్శనలు నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. బి శంకర్, తెలుగు విభాగ అధిపతి డా. ఎస్ సత్యనారాయణ, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ఎం గోవిందరావు, కామర్స్ అధ్యాపకురాలు శ్రీమతి బి లక్ష్మి, పాల్గొన్నారు. వారు జీఎస్టీ ప్రవేశపెట్టిన ఉద్దేశాలు, ప్రయోజనాలుభారత ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం గురించి వివరించారు..

## తాళాలు వేసిన ఇళ్లే ఇతని లక్ష్యం



**నర్సీపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పరిసర ప్రాంతాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇంటికి తాళాలు వేసి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యం చేసుకుని దొంగతనాలకు పాల్పడే జగన్మోహన్ అనే వ్యక్తి ఫోటోను మంగళవారం నర్సీపట్నం పోలీసులు పత్రికలకు విడుదల చేశారు. ఈ వ్యక్తి పగటిపూట తాళాలు వేసిన ఇళ్లలో చొరబడి, దొంగతనాలు చేస్తూ ఉంటాడని, ప్రస్తుతం ఈ వ్యక్తి నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నాడని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ ఫోటోలోని వ్యక్తి కనిపించినా, అతడి సమాచారం తెలిసినా నర్సీపట్నం డి.ఎస్.పి 9440796070, పట్టణ సిఐ 9490760572, రూరల్ సిఐ 9490619497 నంబర్లకు గాని, లేదా 112 నంబరుకు గాని ఫోన్ ద్వారా సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించాలి

### - స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** ఈనెల 4న అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ప్రభుత్వ పర్వదినంగా ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జరగనున్న కార్యక్రమాల కోసం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్క్‌లో ఏర్పాట్లను మంగళవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, జయంతి వేడుకల్లో నిర్వహించబోయే అనేక కార్యక్రమాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, అల్లూరి 128వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా అత్యంత ఘనంగా నిర్వహించనుందని, ఈ వేడుకను అల్లూరి అభిమానులు, గ్రామ ప్రజలు, పెద్దలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలసి వేడుకగా నిర్వహించుకోవాలని, అన్ని ప్రభుత్వ శాఖలు ఇందులో పాల్గొనాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విజయనగరం రాజ్యసభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడును ఆహ్వానించినట్లు తెలిపారు. అల్లూరి పార్కు అభివృద్ధికి అడగకుండా పది లక్షల రూపాయలు తన ఎమ్ పి నిధులు కేటాయించినందుకు ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పాల్గొననున్నట్లు తెలిపారు . జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్పీకర్ తనయుడు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, ఇన్చార్జ్ టూరిజం జిల్లా అధికారి కే. మనోరమ, ఈవోఆర్డీ శ్రీనివాస్, గొలుగొండ తాసిల్దార్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల నాని బాబు, మాజీ జడ్పిటిసి వేణుగోపాల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమల తదితరులు పాల్గొన్నారు.